# పోస్టల్,ఆర్ ఎంఎస్ పెన్షనర్స్ ధర్నా



**కాకినాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** నేషనల్ కో –ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ , సి. హెచ్. కెయు. ప్రెసిడెంట్ కె.రాఘవేంద్రన్ తమిళనాడు, ఆల్ ఇండియా పోస్టల్,ఆర్.ఏం ఎస్ హెడ్ క్వార్టర్స్ జనరల్ కార్యదర్శి దెబినాథ్ అస్సాం ఇచ్చిన పిలుపు మేరకు పోస్టల్,ఆర్ఎంఎస్ పెన్షనర్స్ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.గత నెల 25న పార్లమెంట్లో పెన్షనర్స్ కు వ్యతిరేకంగా ఆమోదం తెలిపిన బిల్లు రద్దు చేసి,8వ వేతన సవరణను పెన్షనర్స్ కు కూడా వర్తింపచేయాలని డిమాండు చేశారు. ఆల్ ఇండియా పోస్టల్ , ఆర్.ఎం.ఎస్ పెన్సనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.వి.లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్స్ మార్కెండేశ్వరరావు, సత్యనార యణ, సుశీల, బాలా కామేశ్వరి,రమణమ్మ, ఉదయ కామేశ్వరి, కామా క్షి, కుర్మారావు,సూర్యనారాయణ, భాస్కరరావు, సర్వేశ్వరరావు,కాశీ ఆఫ్తాబ్ హుస్సేన్, వీరభద్రరావు, కొయ్య వీర్రాజు, త్రినాథరావు, రాంబాబు రామమోహనరావు నగేష్ రాజేశ్వరి,నాగేశ్వరావు,ఎన్ అప్పారావు. సిహెచ్.అప్పారావు కార్యదర్శి తురగాసూర్యారావు, కేంద్ర ప్రభుత్వ పెన్సనర్స్ సంఘం జనరల్ కార్యదర్శి కామ్రేడ్ సాయిరాం బి.ఏ.ఏస్.ఎన్ ఎల్ నాయకులు పాల్గొన్నారు.అసిస్టెంట్ సూపరింటెండెంట్ పోస్టల్ జి.రామకృష్ణకి వినతిపత్రాన్ని అందజేశారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

- 25 మంది చేనేత కార్మికులకు సోలార్ యూనిట్లు పంపిణీ



**రామచంద్రపురం,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి, సంక్షేమం కోసం అమలు చేస్తున్న స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా మంజూరైన సోలార్ యూనిట్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పంపిణీ చేశారు. ఆదివారపు పేటలోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తుందని, ఈ స్కీం ద్వారా ఇప్పటికే జాకాడ మోటర్లు, మిషన్లు మంత్రి సుభాష్ చే గతంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు.సోలార్ యూనిట్లు పంపిణీ ద్వారా విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో కూడా నేత పని చేసుకునేందుకు అవకాశం ఉంటుందని సత్యం వెల్లడించారు. నేత కార్మికులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధికారులు, కూటమి నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## భావన్నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టరు షాన్ మోహన్, ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం సర్పవరంలోని శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టరు షాన్ మోహన్..కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జిల్లా కలెక్టరు, ఎమ్మెల్యే మలకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. భావనారాయణ స్వామి దేవస్థానం చరిత్ర, విశిష్టతను ఈ సందర్భంగా పండితులు జిల్లా కలెక్టరుకు వివరించారు. అనంతరం సర్పవరం ఏపీఐఐసీ భూములు అనుకుని ఉన్న దేవస్థానం భూములను ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు,ఎమ్మెల్యే.. రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టరు వెంట కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కాకినాడ రూరల్ మండలం తహశీల్దారు ఎస్ఎల్ఎన్ కూమారి, భావనారాయణ స్వామి దేవస్థానం ఈవో ఎం. లక్ష్మీనారాయణ,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండువేసవిలో వ్యవసాయ క్షేత్రాలలో గెజిటెడ్ అధికారులు



**విస్సన్నపేట,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** నియోజకవర్గస్థాయి మండల స్థాయి గెజిటెడ్ ర్యాంక్ అధికారులు అయ్యుండి కూడా మండే ఎండలలో వడ గాలుపుల మధ్య రీ సర్వే పనులు పర్యవేక్షించేందుకు వ్యవసాయ క్షేత్రాలలోకి వెళ్ళటం సర్వత్ర ఆశ్చర్యానికి లోనవుతున్నారు. తిరువూరు ఆర్డీవో మాధురి మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి సమయంతో పని లేకుండా వేడి వాతావరణం లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పెట్రోల్ బంకులు సివిల్ సప్లై గోడౌన్ తనిఖీలతోపాటు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగులను వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకొని వేళకు మందులు వేసుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హితవు చెప్పి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రోగులకు అందించే మందులను వాటి ఎక్స్పైరీ డేట్ పరిశీలించి రిజిస్టార్లను చెక్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుజాత పాల్గొన్నారు.

# ఉన్నత స్థితిలో ఉన్నవారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే-ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు

- యుపి స్కూల్ ను హైస్కూలుగా అప్ గ్రేడ్ చేస్తాం
- పినపాకలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను సందర్శించిన ఎమ్మెల్యే వసంత
- విద్యార్థులకు వరాల జల్లు కురిపించిన వసంత తరగతిలో టాపర్స్ గా నిలిచే వారికోసం రూ.50 వేలు చెక్కు అందజేత
- తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థినికి ఎమ్మెల్యే ఆర్థిక భరోసా
- విద్యార్థినికి రూ.15 వేల చెక్కు అందజేసిన కృష్ణప్రసాదు





**జి.కొండూరు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** ఇప్పుడు ఉన్నత స్థితిలో ఉన్నవారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారేనని,నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఎమ్మెల్యే అయ్యానని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు.మండలంలోని పినపాక గ్రామం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన,అలాగే మినీ గోగులం షెడ్లు, సిసి రోడ్లు ప్రారంభించేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే స్థానిక టీడీపీ నాయకులు, అధికారులతో కలిసి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఇప్పుడున్న యుపి స్కూల్ ను హైస్కూలుగా అప్ గ్రేడ్ చేస్తామని తెలిపారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.అనంతరం పాఠశాల విద్యార్థుల కు ఎమ్మెల్యే వసంత వరాలజల్లు కురిపించారు.ఈ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులలో టాపర్స్ గా నిలిచిన వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, ఇందు కోసం ఎమ్మెల్యే తన స్వంత నిధుల నుంచి రూ.50 వేల విలువగల చెక్కును పాఠశాల హెచ్ ఎం కు అందజేశారు. అలాగే తల్లిదండ్రులు కోల్పోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న గరికపాటి ఇందు అనే విద్యార్థిని గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆ విద్యార్థిని కి ఆర్థిక భరోసా అందించారు.వెంటనే రూ.15 వేల విలువగల చెక్కు ను బాలికకు అందజేశారు.ఈ విద్యార్థిని కి ఇంటర్ మీడియట్ వరకు ఇలానే ప్రతి ఏడాది ఆర్థికసాయాన్ని తన స్వంత నిధుల నుంచి అందజేయనున్నట్లు ఎమ్మెల్యే వసంత ప్రకటించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి, దివంగత నేత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కనటమే కాదు వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు ఉపదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చుతూ విద్యార్థిని, విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్,ఉపాధి హామీ పథకం ఇంచార్జి ఏపిడి వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ కుమార్, హౌసింగ్ ఏఈ,గ్రామ పంచాయితీ కార్యదర్శి పి.వీరబాబు,స్థానిక తెదేపా నాయకులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, గరికపాటి జయపాల్, వుయ్యూరు నరసింహారావు, అంకెం ఇందిరా ప్రియదర్శిని, వేములకొండ వెంకటేశ్వరరావు,గాలి శ్రీనివాసరావు, కలేకూరి రవికుమార్,గుండమాల రవి కుమార్, నక్కన బోయిన జగదీష్,మాజీ సర్పంచ్ గరికపాటి స్వామి దాసు, పచ్చిగోళ్ళ బాలకృష్ణ, ఈమని మురళీకృష్ణ,పటాపంచల నరసింహారావు, జనసేన నాయకులు వై ఎస్ ఆర్, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిఏ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి

- ఏపీ అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



**ఘంటసాల, ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ బకాలులను తక్షణమే చెల్లించాలని ఏపీ అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. గురువారం ఘంటసాల మండల పరిధిలోని కొడాలి గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు నూతన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతీ నెల జీతం ఇస్తుందని, నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత మా యొక్క బకాయిలు, అదేవిధంగా గతంలో ఇచ్చినటువంటి రివర్స్ పిఆర్సి కోసం కోసం ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారన్నారు. ఆ ఆశలకు అనుగ ణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల కొంత బకాయిలు ఇచ్చే ప్రయత్నం మొదలు పెట్టారన్నారు. ప్రభుత్వం ప్రధానంగా ఉద్యోగులందరికీ ఐదు సంవత్సరాలకొకసారి ధరలకనుగుణంగా ఇచ్చేటువంటి పీఆర్సీకి పే రివిజన్ కమిషన్ కూడా ఇంకా నియమించకపోవటం పట్ల ప్రతీ ఉద్యోగిలో బాధ ఉందన్నారు. పెరిగే ధరకు అనుగుణంగా ఇచ్చే డిఏ గత సంవత్సరం జనవరి నుంచి మూడు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, 2018 డిఏ ఏరియర్స్ ను ఇప్పటి వరకు ఉద్యోగులు పొందలేదని, ఇది ఎక్కువైతే ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంకు ఇచ్చినట్టే రాష్ట్ర . ప్రభుత్వ ఉద్యోగులకు కూడా డిఏలు పెండింగ్ లేకుండా అందజేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల నిధి ప్రథమ వార్షికోత్సవం







**తిరుపతి,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** తల్లి సృష్టికి ప్రతి సృష్టి అంటూ తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రిలో తల్లిపాల నిధి ద్వారా అమృతనానికి మరింత ప్రాధాన్యత ఉందని తిరుపతి స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్వి కుమార్ అన్నారు. గురువారం మెటర్నిటీ ఆసుపత్రులు రోటరీ తల్లిపాల నితి ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పుట్టిన బిడ్డల ఆకలి తీర్చడమే కాక రోగనిరోధక శక్తిని పెంచే తల్లిపాలను అందించడానికి ముందుకు వచ్చిన తల్లులకు వందనం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివి చంద్రశేఖరన్ మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో 20047 లీటర్ల తల్లిపాలను సేకరించి 3475 మంది తల్లి పాలు అవసరమైన పిల్లలకు పంపిణీ చేయడం రోటరీ క్లబ్ చేస్తున్న అత్యుత్తమ సేవ అని కొనియాడారు. తల్లి పాల నిధి చైర్మన్ టెంకాయల దామోదరం, కో చైర్మన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సోము రవికుమార్ మాట్లాడుతూ తల్లులు తమ బిడ్డలకు ఇవ్వగా మిగిలిన పాలను తల్లిపాల నిధి కి దానం చేసి తల్లిపాలకు నోచుకోని పిల్లలను ఆదుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరీటి ,డాక్టర్ పార్థసారథి, డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి ,డాక్టర్ రవి ప్రభు, డాక్టర్ బాలకృష్ణ నాయక్ ,డాక్టర్ ఉషా కళావతి తదితరులు పాల్గొన్నారు.

# జూదశిభిరాన్ని పసిగట్టేసిన డ్రోన్ కెమెరా..



**అవనిగడ్డ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** డ్రోన్ కెమెరా జూదశిభిరాన్ని పసిగట్టేసింది.సాంకేతికతను వినియోగించుకుని పోలీసులు సునాయాసంగా జూదాలకు చెక్ పెడుతున్నారు. మోపిదేవి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగయతిప్ప గ్రామం అరటి తోటలో పేకాట ఆడుతున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు అవనిగడ్డ డీఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ టీం సహాయంతో డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేసి, మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ తమ సిబ్బందితో కలిసి అరటి తోటలో పేకాట ఆడుతన్న వారిని గుర్తించి, ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ 5420/– నగదును స్వాధీనం చేసుకున్నారు. మోపిదేవి (చల్లపల్లి) పోలీస్ స్టేషన్లో వారిపై కేసు నమోదు చేశారు.ఇదే విధంగా ఘంటసాల పోలీసులు పాపనేశ్వరం లో ఎనిమిది మందిని అరెస్టు చేశారు.

## గరికపాటి మనుమరాలిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** పినపాక గ్రామ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి జయపాల్ మనుమరాలు చిన్నారి జెస్లీ స్కార్లెట్ అన్న ప్రాసన కార్యక్రమం సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం జి.కొండూరు గ్రామంలోని గరికపాటి జయపాల్ నివాసానికి విచ్చేసి చిన్నారి జెస్లీ స్కార్లెట్ ని ఆశీర్వదించారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి గోశాలకు 10 వేల రూపాయల వరి గడ్డి విరాళం..



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం, మరియు గ్రామానికి చెందిన రైతు అల్సాకాని సైదయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం గోశాల లోని గోవులకు 10.000/పదివేల రూపాయలవిలువగల వరిగడ్డి 86. కట్టలు వారిసొంత ఖర్చులతో దానంగా సమర్పించినారు. వారికి దేవస్థానం డిప్యూటి కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి కిశోర్ కుమార్,మరియు చైర్మన్ జంగాల. శ్రీనివాసరరావు . ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు శుభా బినందనలు తెలిపి నారు.

# ప్రభుత్వాసుపత్రికి వీధిలైట్లు అందించిన చైర్ పర్సన్



**నందిగామ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కొరకు అందరం కలిసికట్టుగా పని చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కోరారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోకి అవసరమైన వీధిలైట్ల సామాన్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాలతో మునిసిపల్ చైర్ పర్సన్ కృష్ణకుమారి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరీ నాగేశ్వరరావుకు అందజేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆస్పత్రుల్లోని రోగులు రాత్రులు వీధిలైట్లు లేక పడుతున్న అవస్థలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆమె వెంటనే స్పందించి వీధిలైట్ల సామాన్లు అందజేయడంతో ఆయన ఎమ్మెల్యే మరియు చైర్పర్సన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే దంపతులకు ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ ఆశీర్వచనం



**ఘంటసాల,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కొడాలి గ్రామంలోని ప్రసన్నాంజనేయ స్వామి వారి కళ్యాణ మండపంలో గోగినేని వారి లగ్నపత్రిక ఆహ్వాన కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాబోయే నూతన దంపతులు గీతిక సాయి కృష్ణ లను ఆశీర్వదించారు. కొడాలి గ్రామంలోని కళ్యాణ మండపంలో గోగినేని వారి లగ్నపత్రిక కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుతో పాటు కె.కొత్తపాలెం శివాలయం ఆలయ వ్యవస్థాపకురాలు రామిశెట్టి నాగరాణి, కొండపల్లి శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కార్పొరేషన్ల రుణాల జాతర



**విస్సన్నపేట,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో బీసీ కార్పొరేషన్ 59 యూనిట్ లు కుమ్మరి 2 యూనిట్లు మేదర రెండు యూనిట్లు కాపు సామాజిక వర్గానికి పది యూనిట్లు జనరిక్ ఫార్మసీస్ కమ్మ, వైశ్య రెండు యూనిట్ లు మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీడీవో చిన్న రాట్నాలు మీడియా సమావేశంలో తెలియజేశారు . సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా ఆర్యవైశ్య 1,బ్రాహ్మణ 1 ఈబీసీ 1, కమ్మ 4, రెడ్డి 1 వెరసీ 8 యూనిట్లు అందించనున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అన్నదానం కు 15 వేలు, గో సంరక్షణ కు 15 వేలు విరాళం..



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు ఉయ్యూరి అప్పారావు ధర్మ పత్ని సరిత కంభంపాడు గ్రామం వత్సవాయి మండ లం వాస్తవ్యులుశ్రీ తిరుపత మ్మ అమ్మవారి దేవస్థానము అన్నదానమునకు రూ. 15.000 (పదిహేను వేల రూపాయలు) మరియు గోసంరక్షణ నిమిత్తం రూ.15.000 (పదిహేను వేల రూపాయలు) ఆలయ సహాయ కార్యనిర్వహణదికారి వారికి విరాళం అందజేయడం జరిగింది. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందజేశారు,

# పార్టీ సభ్యత్వ కార్డులు సభ్యులకు అందజేత..



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** ఎన్డీఏ కూటమి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆదేశాల మేరకు 171 వ బూత్ నందు బూత్ ఇంచార్జ్ మహమ్మద్ ఆజాద్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డుల ను మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు వారి కుటుంబ సభ్యులకు మరియు ఇంటింటికి పంపిణి చేసారు.



ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ గా పెదపూడి విజయ్ కుమార్,డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దయాల రాజేశ్వరరావు.
–హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

**పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి పిలుపు**



**పాలకుర్తి ఏప్రిల్ 3,(వార్తా ప్రభ)**దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని, పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారంపాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, దేవరుప్పుల మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా, రైతుల హక్కుల కోసం పోరాడిన వీరయోధుడు అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిచి, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని. ముఖ్యంగా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు రైతులకు అద్భుత సంక్షేమ పథకాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వారి జీవనోపాధిని మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అదేవిధంగా, తెలంగాణలో రైతన్నలకు గౌరవం కల్పించడం మన బాధ్యత అన్నారు. దొడ్డి కొమురయ్య వంటి పోరాట యోధుల త్యాగాల వల్లే ఈ నాడు రైతులు హక్కులు పొందగలుగుతున్నారని. ఈ త్యాగాలను గుర్తుంచుకుని, ప్రతి రైతు కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు,, పార్టీ ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బండెనక బండి కట్టి గులాబీల జెండ పట్టి ...

**బి.ఆర్.ఎస్ రజతోత్సవ పాటను ఆవిష్కరించిన పార్టీ అధినేత కేసీఆర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రచయిత , గాయకుడు , మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన "బండెనక బండి కట్టి గులాబీల జెండ పట్టి ..." బి.ఆర్.ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గారు గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు . నాటి నుండి నేటి వరకు బి.ఆర్.ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు , కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు . కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ , ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు , మాజీ మంత్రులు , మాజీ ఎమ్మెల్యేలు , నాయకులు పాల్గొన్నారు.

# అందుగులపేట పంచాయితీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేషన్ షాపు వద్ద సంబరాలు



**మందమర్రి ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదినాన ప్రవేశపెట్టిన రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పథకాన్ని గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి. మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి .నల్గొండ జిల్లాలో ప్రారంభించడం జరిగింది. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం అవుతున్న సందర్భంగా మన ప్రియతమ నాయకులు .చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి .ఆదేశాల మేరకు అందుగులపేట గ్రామంలో.రేషన్ షాప్ ల దగ్గర సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగింది ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు ఈ దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదని కేవలం మన తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాప్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల వారికి అభినందనలు తెలియజేయడం జరిగిందని ప్రజలందరూ ఈ సన్న బియ్యం పథకాన్ని వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఈ కార్యక్రమంలో .కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ కడారి జీవన్ కుమార్, మరియు గ్రామ నాయకులు, వైర్నేని లక్ష్మణ్, రేగుంట రాజయ్య,వేముల భాస్కర్, జుర్రు సురేష్, ముష్క పర్వతాలు, డీలర్ వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్!!

- ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు
- మార్పు రాకపోతే పీడి యాక్టులు
- సత్ప్రవర్తనతో జీవిస్తే రౌడీ షీట్ ఎత్తివేస్తాం
- పెద్దపల్లి డిసిపి కరుణాకర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషనులో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిసిపి కరుణాకర్ హాజరై రౌడీ షీటర్లకు పలు సూచనలు, వార్నింగ్ ఇచ్చారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్పు రాకపోతే పీడి యాక్టులు పెడతామన్నారు. హత్య కేసుల్లో నిందితులుగా ఉండి తరచూ దాడులు, బెదిరింపులు, భూకబ్జాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి మాత్రం తీవ్ర స్థాయిలో కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగినా, బెదిరింపులకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో జీవిస్తే రౌడీ షీట్ ఎత్తివేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, వన్ టౌన్ అదనపు సీఐ రవీందర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీకి ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 3 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన సునీల్ కుమార్ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 50,000/- అరవై వేల రూపాయలు మరియు హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ కి చెందిన ఈరవల్లి పేరుమరావు కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 30,000/- ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని



అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు.గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసి చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,నాయినేనీ చంద్రకాంత్ రావు,పాతూరి వెంకట్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి - శంభీపూర్ క్రిష్ణ



**దుండిగల్ ఏప్రిల్ 3 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.3,39,000/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 15 చెక్కులను గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సీనియర్ నాయకులు ఉట్ల శ్రీహరి, గణేష్, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో సర్వదేవత మూల మంత్ర జప పూజలు



**దుండిగల్ ఏప్రిల్ 3 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ,గండిమైసమ్మ గణేష్ నగర్ లో శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సర్వదేవత మూల మంత్ర జపంలో గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించబోయే శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్య స్వామి, నాగదేవత,నవగ్రహాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ వీరాంజనేయుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాము గౌడ్,మల్లేష్ యాదవ్, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, పూలెందర్ రెడ్డి, సుజిత్, మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నూతనంగా శ్రీ అతీనా అకాడమీ స్కూల్ ప్రారంభోత్సవం

**దుండిగల్ ఏప్రిల్ 3 (వార్తాప్రభ)** : దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి సాయిబాబా కాలనీలో నూతనంగా శ్రీ అతీనా అకాడమీ స్కూల్ ను గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను విక్షించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే భద్రపరిచి ఉంటుందని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. శ్రీ అతీనా అకాడమీ స్కూల్ వ్యవస్థాపకులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ కత్తి శ్రీకాంత్, నాగరాజు, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,రాముగౌడ్, కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి, బైరి శివకుమార్ గౌడ్, మల్లేష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, శేషాద్రి యాదగిరి, సాయి యాదవ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



వార్తా ప్రభ

# హైదరాబాద్

# వారాహి స్టీల్, సిమెంట్ షాప్ ప్రారంభోత్సవం



**దుండిగల్ ఏప్రిల్ 3, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గండిమైసమ్మ రాజరాజేశ్వర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి స్టీల్, సిమెంట్ షాప్ ను గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గం మరిన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని కోరారు. వారాహి స్టీల్, సిమెంట్ వ్యవస్థాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,రాముగౌడ్, కిషోర్ రెడ్డి, శ్యామ్, మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, నవీన్ రెడ్డి, సదానంద్, సాయి యాదవ్, రాంరెడ్డి, సతీష్, నర్సింహా రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ

**అనాధలకు అండగా పెద్దముప్పారం అమ్మవడి అనాద ఆశ్రమం - జన్మ దినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణి - దళిత జర్నలుస్ట్ ఫోరమ్ నాయకులు పంతం విజయెందర్**



**దంతాలపల్లి ఏప్రిల్03(వార్తా ప్రభ)** స్థానిక మండలం పెద్దాముప్పారం గ్రామం లో దిక్కు లేని అనాదలను చేరదీసి, అన్ని వారే ఐ ఆధుకుంటున్న అమ్మవడి అనాధ ఆశ్రమ సేవలు మరవలేనివని దళిత జర్నలిస్టు ల ఫోరమ్ రాష్ట్ర నాయకులు పంతం విజయెందర్ అన్నారు, అయన పుట్టిన రోజు సందర్భంగా గురువారం పెద్దాముప్పారం గ్రామం అమ్మ వడి అనాధ ఆశ్రమానికి కుటుంబ సమేతంగా,వచ్చి వృద్ధులకు పండ్లు పంపిణి చేసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నట్లు ఆశ్రమ నిర్వాహక సభ్యులు కాటి రాములు తెలియజేశారు, అనాధలను ఆదుకోవడానికి దాతలు, ప్రభ్యత్వం ముందుకు రావాలని కోరారు, సమాజంలో ప్రతి వ్యక్తి యొక్క జన్మదిన వేడుకలు సామాజిక సేవా కార్యక్రమాలకు నాంది కావాలన్నారు, సమాజంలో అనాధలను అభాగ్యులను అక్కున చేర్చుకున్నప్పుడే, అనాధలు అభాగ్యులు లేని సమాజాన్ని నిర్మించవచ్చున్నారు. సమాజంలోఅమ్మానాన్న లేని వారు అనాధలు కారు, నిజమైన ప్రేమ దొరకని వారే అనాధలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దానిలో భాగంగానే మానవ సేవే మాధవ సేవా అని ఆయన తెలిపారు.

# ఏప్రిల్ నెలలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

***జాతీయ అంబేడ్కర్ అవార్డు గ్రహీత రాయిశెట్టి ఉపేందర్ మాదిగ***



**తొర్రూర్ ఏప్రిల్ 3 (వార్తా ప్రభ)** ఏప్రిల్ మాసంలో 5, 11, 14 తేదీలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత దళిత బహుజన నాయకుడు రాయి శెట్టి ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నా మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 11న మహాత్మ జ్యోతిబాపూలే 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ ముగ్గురు మహనీయుల జయంతులు ఏప్రిల్ మాసంలో రావడం వలన ఈ నెలను మహనీయుల జాతరగా నేటి యువత విద్యార్థి యువకిశోరాలకు మహనీయుల యొక్క త్యాగాలు వారి యొక్క సేవలు ఆశయాలు తెలియజేయాలని వారి యొక్క జయంతి వేడుకలను ఒక పండుగ వాతావరణం లో ఊరువాడ గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలిపారు అంతే కాకుండా జయంతి వేడుకలలో మహనీయుల యొక్క ఆశయాలను సిద్ధాంతాలను యువత ముందుకు తీసుకపోయి వారి యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు ఉద్యోగులు విద్యార్థి నాయకులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాల నాయకులు దళిత బహుజన నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.

# ఎడిటోరియల్

## 2.0 అంటూ ఊరిస్తున్న జగన్ !

వైసీపీ అధినేత జగన్ కోణంలో నుంచి రాజకీయాలు చేస్తారు. ఆయన అనుకున్నట్లుగానే అంతా సాగాలని అనుకుంటారు. జగన్ ని అంతా పక్కా బిజినెస్ మాన్ అని అంటారు. ఆయన ఆలోచనలు విధానాలు అన్నీ బిజినెస్ లో అయితే పెర్ఫెక్ట్ గా సెట్ అవుతాయి. అదే రాజకీయాల్లోకి అప్లై చెస్తే మాత్రం ఇబ్బందులు వస్తాయి. ఎందుకంటే రాజకీయం అంటేనే ప్రజలతో ముడిపడి ఉన్నది.పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరైనా వారంతా ప్రజల నుంచి వచ్చిన వారు ప్రజలలో భాగంగా ఉన్న వారు. ఇక రాజకీయాలు అన్నది ఎపుడూ ఒకే విధంగా సాగవు. అవి నిరంతర ప్రవాహం లాంటివి. వాటి విషయంలో సక్సెస్ చూడాలీ అంటే ప్రజలకు అనుగుణంగా నాయకులు కూడా మారాల్సి ఉంటుంది. బేసిక్స్ లో మార్పు చేసుకోకపోయినా పార్టీ ఫిలాసఫీలో చేంజ్ లేకపోయినా ఫర్వాలేదు. కానీ జనాలను ఆకట్టుకునే విషయంలో ఎప్పటికప్పుడు సరికొత్త పంథాను అలవాటు చేసుకోవాల్సి ఉంటుంది.ఆ మాటకు వస్తే టీడీపీ అధినేత ముఖ్యమంత్రి కాక ముందు 1995 కి ముందు చంద్రబాబు చాలా రిజర్వ్ గా ఉండేవారు అని అంటారు. ఆయన మైకు ముందు కూడా ఎక్కువ సేపు ప్రసంగించేవారు కాదు. అలాంటిది ఒకసారి సీఎం అయ్యాక పార్టీ అధినేత అయ్యాక చూస్తే ఆయనలో ఎంత మార్పు వచ్చిందో అనిపిస్తుంది.ఈ రోజుక బాబు కంటే అప్టూ డేట్ గా ఉన్న వారు ఎవరూ లేరు. ఆయన మాదిరిగా జనంతో మమేకం అయ్యేవారూ లేరు. ఇక ఆయన స్పీచ్ విషయంలో కూడా రొటీన్ అని అంతా అనుకుంటున్నా ఆయన చాలా ప్లాన్ గా చెప్పాల్సిన విషయాలు అన్నీ ఎప్పటికప్పుడు చెబుతూ వారి మదిలో ఉండేలా చూసుకుంటారు.అదే జగన్ విషయానికి వస్తే రిజర్వ్ గా ఉంటారని పార్టీ నాయకులు అంటారు. రాజకీయాల్లో ఎంత ఎక్కువగా జనంతో కలిస్తే అంతలా పాపులారిటీ పెరుగుతుంది. అలాగే పార్టీ క్యాడర్ ని ఎంతలా చేరదీస్తే నాయకుడు అంతలా ఎలివేట్ అవుతారు. జగన్ ఈ విషయంలో అన్నీ తెలిసినా ఎందుకో 2019 నుంచి 2024 మధ్యలో మాత్రం పరదాలు వేసుకుని ఉండిపోయారు అన్న చర్చ అయితే ఉంది.జగన్ ని కలిసే విషయంలో నాయకులే ఇబ్బంది పడ్డారని వార్తలు వచ్చాయి ఇక క్యాడర్ కి అయితే అసలు వీలే లేదు అన్నది ఆనాటి ప్రచారం. అందుకేనేమో పార్టీ మీద ఎంత అభిమానం ఉన్నప్పటికీ క్యాడర్ మాత్రం 2024 ఎన్నికల్లో కసిగా పని చేయలేదు. ఫలితం దారుణంగా వచ్చింది.బహుశా ఈ విషయం జగన్ కి అర్థం అయ్యే ఉంటుంది. అందుకే ఆయన ఇక మీదట అంతా కార్యకర్తలకే అని అంటున్నారు. ఈసారి అధికారంలోకి రావడం కచ్చితం. ఆ వచ్చిన తరువాత పాలనలో మీకే ప్రయారిటీ అని ఊరిస్తున్నారు. తాజాగా తాడేపల్లిలో జరిగిన పార్టీ నాయకుల మీటింగులో ఆయన మరోసారి ఇదే విషయం చెప్పారు.జగన్ లోని 2.0ని చూస్తారు అని కూడా అన్నారు. ఇటీవల కాలంలో ఆయన 2.0 అని పదే పదే అంటున్నారు. మరి ఆ 2.0 ఎలా ఉంటుంది అన్నది క్యాడర్ కి కూడా ఆసక్తిగానే ఉంది. జగన్ అయితే కరోనా వల్ల తన పాలనలో ఇబ్బందులు వచ్చాయని ఆ సమయంలో తాను పార్టీ వారిని కలుసుకోలేకపోయాను అని చెప్పారు. వైసీపీ తొలిసారి గెలిచిన తరువాత క్యాడర్ కి అనుకున్నంతగా అవకాశాలు ఇవ్వలేకపోయాను అన్నది ఆయన పరోక్షంగా అంగీకరించారు.ఇక మళ్ళీ 2029లో చాన్స్ వస్తుందని అపుడు క్యాడర్ కే బ్రహ్మరథం పడతామని చెబుతున్నారు. నిజంగా క్యాడర్ ని పట్టించుకుంటే వైసీపీకి సగం విజయం దక్కినట్లే అని అంటున్నారు. వైసీపీ అదృష్టం ఏమిటి అంటే అధినాయకత్వం తమను పెద్దగా గుర్తించకపోయినా పార్టీ పట్ల అదే అభిమానం చూపించడం. వైఎస్సార్ నుంచి జగన్ దాకా అదే ప్రేమను పంచడం. ఆ విధంగా చూస్తే జగన్ చాలా అదృష్టవంతులు అని చెప్పాలి.ఈ రోజుకీ క్యాడర్ వైసీపీని భుజాన వేసుకుంటోంది. నా బొందో అని కష్టపడుతోంది. దానికి నిదర్శనం ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఇతర స్థానిక ఎన్నికల్లో మొత్తం 50 స్థానాలకు గానూ 39 వైసీపీ గెలవడం. అలా పార్టీని రక్త మోడ్చి గెలిపించిన క్యాడర్ కి కాసింత అండగా ఉంటే చాలు వైసీపీ బండి మళ్ళీ పట్టాలెక్కే సినట్లే అంటున్నారు. సో జగన్ చెబుతున్న 2.0లో ఏమి ఉన్నాయో తెలియదు కానీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీకి ప్రాణ సమానం అయిన క్యాడర్ ని దగ్గరకు తీసుకుంటే మాత్రం అద్భుతాలే జరుగుతాయన్నది సత్యం. దానికి కళ్ళ ఎదుట కనిపించే ఉదాహరణ టీడీపీ అని వేరేగా చెప్పాల్సిన పని అయితే లేదు.

## కొండకమర్లలో భారీ వర్షానికి రోడ్డుపై నిలిచిన నీరు

**కొండకమర్ల ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొండకమర్లలో కురిసిన వర్షం దాటికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సమీపంలోని రోడ్లపై వర్షపు నీరు నిలిచి పోయింది. దీంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని ప్రజలు అంటున్నారు. ఈ ప్రాంతంలో నీరు వెళ్లకుండా కొందరు మట్టితో పూడ్చేయడంతోనే ఈ పరిస్థితి నెలకొందని, వెంటనే పరిష్కారం చూపాలని ఈవోఆర్డీకి, పంచాయితీ కార్యదర్శికి పలువురు ఫిర్యాదు చేశారు. త్వరితగతిన పరిష్కారం చూపాలని, లేదంటే దోమలు వ్యాపించి రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు.

## పెద్దల పలుకులు



హానికరము ఆగ్రహము
ఎక్కువైతే అపాయము
బహు ముఖ్యము నిగ్రహము
బ్రతుకులో అతి ముఖ్యము
చిరు దీపము వెలిగిస్తే
అంధకారము మాయము
ప్రయత్నమే మొదలెడితే
పరారగును అపజయము
పెట్టుకోకు విరోధము
అభివృద్ధికవరోధము
వదలుకోకు వినోదము
త్రుంచుకోకువికాసము
కడు గొప్పది ఆత్మబలము
కల్గియుంటే అద్భుతము
గుండెలో నింపు కొనిన
మారిపోవు జీవితము

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు

# ఆటిజంపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

**మచిలీపట్నం ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్వజనాసుపత్రిలో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో జిజిహెచ్ సూపరిండెంట్ డా. ఆశాలత ప్రారంభించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డా. శ్రీలక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలి. పిల్లలకు మాటలు సరిగ్గా రాకపోవడం, పేరుతో పిలిచినా స్పందించకపోవడం,ఇతర పిల్లలతో కలవకుండా ఒంటరిగా ఉండడానికి ఇష్టపడటం, వయసుకు తగ్గ మానసిక ఎదుగుదల లేకపోవడం ఆటిజం లక్షణాలని తెలిపారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు డా. హారిక, భార్గవిలు మాట్లాడుతూ ఆటిజం లక్షణాలు కలిగిన పిల్లలకు చికిత్సతో పాటు, థెరపీలు కూడా అవసరం కాబట్టి ఆర్బీఎస్కే లో అందించే థెరపీల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే జిల్లా కార్యక్రమాధికారి డా. హిమబిందు, డిప్యూటీ సూపరిండెంట్ డా. శ్రీనివాస్, డా.శ్వేత, నర్సింగ్ కాలేజ్ లెక్చరర్లు, నర్సింగ్ విద్యార్థులు, ఆర్బీఎస్కే సిబ్బంది తదితరులు




పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుతమైన వ్యాపార ప్రగతి






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెగా (పి ఏ జి ఏ)వంటి అధునాతన అప్లికేషన్లను వినియోగించుకోవటం ద్వారావాణిజ్యరంగంలో ఉన్నతమైన ప్రగతి సాధించవచ్చని ప్రముఖ సాఫ్ట్వేర్ నిపుడుడు జి.పవన్ కల్యాణ్ అన్నారు. 'పెగా' సాఫ్ట్ వేర్ వినియోగంపై కెబిఎన్ కళాశాల కంప్యూటర్ విభాగం ఆధ్వర్యాన రెండు రోజుల కార్యశాల గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పెగా వంటి అప్లికేషన్లు స్వయంచాలకంగా పనిచేస్తాయని, వివిధ అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి తగిన ప్లాట్ ఫారమ్ లను కూడా ఇది అందిస్తుందని తెలిపారు. వ్యాపార అవసరాలతో పాటు వినియోగదాలు అభిరుచులు, అవసరాలను అనుగుణంగా ఫ్రేమ్ వర్క్ తయారుచేస్తుందన్నారు. బిజినెస్ ప్రాసెస్ లను ఆటోమేట్ చేయడం ద్వారా వ్యాపార సంస్థల కార్యాచరణను మెరుగుపరుస్తుందన్నారు. అనంతరం సాఫ్ట్ వేర్ వినియోగంపై విద్యార్థులకు వివిధ నమూనాల ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ అధునాతన సాంకేతికత వినియోగం పై విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు కార్యశాల నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబెజవాడ కనకదుర్గమ్మ హుండీలు ఆదాయం రూ 2 కోట్ల 18 లక్షల 698 లు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం,ఇంద్రకీలాద్రిపై గురువారం హుండీలు లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.హుండీల లెక్కింపు ఆదాయం వివరాలు ఆలయ అధికారులు గురువారం అధికారికంగా ప్రకటించారు. ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, మల్లేశ్వర మహా మండపం 6 వ అంతస్తులో నిర్వహించిన భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడుల హుండీ లెక్కింపు సందర్భంగా రూ.02,18,00,698/-(అక్షరాలా రెండు కోట్ల, పద్దెనిమిది లక్షల ఆరు వందల తొంబై ఎనిమిది రూపాయలు )నగదు రూపంలో, 355గ్రాముల బంగారం, 6కేజీల 374గ్రాముల వెండి రూపంలో లభించాయి.ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్, ఉపకార్యనిర్వహణాధికారి ఎం. రత్నరాజు హుండీల లెక్కింపు కార్యక్రమం పర్యవేక్షించారు.దేవదాయ శాఖసిబ్బంది,వన్ టౌన్ పోలీసులు, ఎస్.పి.ఎఫ్ పోలీసులు హుండీల కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఎం ఎస్ ఆర్ పాఠశాల్లో లో ప్రారంభమైన సీబీఎస్సీ తరగతులు.






**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక కొత్తపేటలోని ప్రసిద్ధ పాఠశాల అయిన ఎం.ఎస్.ఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నూతనంగా సి బి ఎస్ సి సిలబస్ లో తరగతులు ప్రారంభించటం హిందూ హై స్కూల్స్ కమిటీకి గర్వకారణమని ఎస్ కె పి వి హిందూ హై స్కూల్ కమిటీ అధ్యక్షులు టి శేషయ్య చెప్పారు.. సి.బి.ఎస్.సి 2025-2026 విద్య సంవత్సర తరగతులను గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శేషయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎం ఎస్ ఆర్ పాఠశాల విద్యా సేవలో తరిస్తూ ఇప్పుడు ప్రభుత్వ అనుమతితో సిపిఎస్సి లోకి అడుగు పెట్టడం నగర ప్రజలకు ఆనందాన్నిచ్చే విషయం అన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళవించి విద్యా బోధన సాగిస్తున్న ఎంఎస్ఆర్కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విద్యార్థులు తల్లి దండ్రులు సహకరించాలని కోరారు. ఎం.ఎస్.ఆర్ పాఠశాల అధ్యక్షులు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్ది సుబ్బారావు, జి రామారావు మాట్లాడుతూ 1901వ సంవత్సరంలో స్టేట్ సిలబస్తో ఎమ్మెస్సార్ పాఠశాల ప్రస్థానం ప్రారంభమైందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ తో పాటు ఐదు ప్రత్యేక లాబ్ ల ద్వారా శిక్షణా బోధన సాగిస్తున్నట్లు తెలిపారు. శారీరిక, మానసికోల్లాసం కోసం నిర్వహిస్తున్న యోగ, వాలీబాల్, రగ్ బి క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతిభ ఉన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి శ్యామల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి వి హిందూ హై స్కూల్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబా విజయ్ కుమార్, కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాసు, పి ఎస్ సి ఎం ఆర్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ సిహెచ్ అమరసుధీర్, చిట్టూరి హై స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ మణికంఠ, కె ఎల్ వి మోహనరావు, హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి నారాయణరావు, ఎం ఎస్ ఆర్ పాఠశాల వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ పి శైలజ, కోశాధికారి జే నాగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా భక్తులకు అన్నదానం

## అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన జంపాల




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పట్టణంలోని 'బీ' కాలనీ వద్ద నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ షిరిడి సాయిబాబా గుడి వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. షిరిడి సాయిబాబాకు అత్యంత ఇష్టమైన గురువారం నాడు అన్నదాన కార్యక్రమం ఆనవాయితీగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గుడిని పరిశీలించారు. ప్రతి గురువారం భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈనెల 13 న నూతన గుడిలో సాయి బాబా పాలరాతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి పూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు గుడి కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు చుటుకుదురు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## వెలంపల్లిని కలిసిన వైసిపి రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు శిరంశెట్టి పూర్ణచంద్రరావు

### పశ్చిమ ఎంప్లాయర్స్ అండ్ పెన్షనర్స్ విభాగ ఆధక్షుడు పెరుమాళ్ల సత్యనారాయణ





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక బ్రాహ్మణ వీధిలోని పశ్చిమ వైసిపి కార్యాలయంలో గురువారం ఇటీవల నూతనంగా నియమితులైన వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు, 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు, పశ్చిమ ఎంప్లాయర్స్ అండ్ పెన్షనర్స్ విభాగ ఆధక్ష్యుడు పెరుమాళ్ల సత్యనారాయణ లు మాజి మంత్రి, పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు వారిని శాలువాతో సన్మానించారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి చూసించారు.

## సాయినాధుని సన్నిధిలో దారపనేని



**కనిగిరి ఏప్రిల్ 3 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వరికుంటపాడు గ్రామంలో వెలసివున్న శ్రీ సాయిబాబా దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం చైత్రమాసం షష్టి గురువారం సందర్భాన్ని పురస్కరించుకొని సాయిబాబా ను దారపనేని దర్శించుకున్నారు. గురువారం బాబా దర్శనం తో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకం అన్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేసి, బాబా తీర్థ ప్రసాదాలు దారపనేని కి అందజేశారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న విజయవాడ నగర పాలక సంస్థ

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అందులో భాగంగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నగరంలోని పాఠశాలలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు గురువారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు విస్తృతంగా తెలియపరిచేందుకు ఇదివరకే నగరంలోని పాఠశాలలన్నిటిలోనూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ బాన్ అనే అంశంపై వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారని, అందులో ఉత్తమ పోటీదారులకు శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి తుమ్మలపల్లి క్షత్రియ కళాక్షేత్రంలో ఫైనల్స్ నిర్వహిస్తున్నారని, ఇలా పోటీలు నిర్వహించడం వల్ల పిల్లకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు తెలియపరుస్తున్నారని, పర్యావరణ హితమైన వస్తువులు ఏమేమున్నాయి, వాటిని ఎలా వాడొచ్చు, ఎందుకు వాడాలి వంటి విషయాలు చిన్నతనంలోనే వాళ్ళకి తెలుస్తుందని, ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

## ఎస్ ఎస్ సి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం



**మచిలీపట్నం ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ను గురువారం లేడీ యాంప్తిల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. కృష్ణా జిల్లా లో 1,94,676 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయనున్నారు. జవాబు పత్రాల మూల్యాంకరానికి కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. జిల్లాకు 1.94 లక్షల జవాబు పత్రాలు వచ్చాయి. ఈ మూల్యాంకణమునకు 134 మంది చీఫ్ ఎగ్జామినర్ లను,794 మంది ఎఈ లను 268 మంది స్పెషల్ అసిస్టెంట్లను నియమించామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.ఈ మూల్యాంకనమునకు కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి రామారావు క్యాంప్ ఆఫీసర్ గా వ్యవహరించారు. పూర్తి బందోబస్తు తో మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభమైంది. 16 రూములను ఆరు హాల్స్ లో ఒక్కొక్కరు రోజుకి 40 పేపర్లు మూల్యాంకనం చేస్తారు. ఈ మూల్యాంకనం అన్ని సబ్జెక్టులలో 9 వ తారీకు వరకు కొనసాగుతుందని తెలిపారు. చీఫ్ ఎగ్జామినలకు, స్పెషల్ అసిస్టెంట్లకు డిఇఓ కొన్ని సూచన చేశారు. మూల్యాంకనంలో పాటించవలసిన నియమాలను తెలిపారు. ఈ ప్రక్రియలో అన్ని సబ్జెక్టు జవాబు పత్రాలలో ఎటువంటి అజాగ్రత్త వహించరాదని క్యాంప్ ఆఫీసర్ అన్నారు.

# ఎపికి 2024-25లో టి.ఆర్.ఐలకు మంజూరు చేసిన నిధులు విడుదల కాలేదు

**కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉకే వెల్లడి**

**గిరిజన పరిశోధనా సంస్థల పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ లో గిరిజన పరిశోధనా సంస్థ 2014లో ఏర్పాటు చేయటం జరిగింది. కేంద్ర ప్రాయోజిత పథకం "గిరిజన పరిశోధనా సంస్థలకు మద్దతు (టి ఆర్ ఐ ఎస్)" కింద ఆంధ్రప్రదేశ్‌తో సహా గిరిజన పరిశోధనా సంస్థలకు ప్రైమర్ల తయారీకి ఆర్థిక సహాయం అందించబడుతుంది. బహుభాషా విద్య (ఎమ్ ఎల్ ఈ) పథకం కింద, గిరిజన భాషల్లో ప్రైమర్లు, వర్ణమాల, స్థానిక పద్యాలు, కథలు ప్రచురించబడుతున్నాయని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ యూకే వెల్లడించారు. రాష్ట్రాల వారీగా గత ఐదేళ్లలో నిర్దిష్ట పథకం కింద మద్దతునిచ్చిన మొత్తం గిరిజన పరిశోధనా సంస్థలకు మంజూరు చేసిన నిధులు, శిక్షణా కార్యక్రమాల ద్వారా లబ్ధిదారుల సంఖ్య, ఇప్పటి వరకు టి.ఆర్.ఐ లకు విడుదల చేసిన మొత్తం ప్రైమర్‌ల సంఖ్య, బోధన కోసం టి.ఆర్.ఐ లకు విడుదల చేసిన ఈ ప్రైమర్‌లను ఉపయోగించే మొత్తం విద్యా సంస్థల సంఖ్యకు సంబంధించి ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం వివరాలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ యూకే గురువారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకం 'గిరిజన పరిశోధనా సంస్థలకు టిఆర్ఐ మద్దతు కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 29 గిరిజన పరిశోధనా సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఎపి 2020-21 లో 54.2 కోట్లు మంజూరు చేయగా రూ.45.5 కోట్లు విడుదల చేశారు. 2021-2022 లో రూ.24.5 కోట్లు మంజూరు కాగా రూ.43.2 కోట్లు విడుదల అయ్యాయి. 2022-2023 లో రూ.56.16 కోట్లు మంజూరు కాగా రూ.21.91 కోట్లు విడుదల చేసినట్లు, 2023-2024 లో రూ.108 కోట్లు మంజూరు కాగా రూ.12.50 కోట్లు విడుదల కాగా, 2024-2025 లో రూ.13.40 కోట్లు మంజూరు కాగా ఇప్పటి వరకు నిధులు ఏమి విడుదల కాలేదని పేర్కొన్నారు. ఈ పథకం కింద, మౌలిక అవసరాలు, పరిశోధన డాక్యుమెంటేషన్ కార్యకలాపాలు, శిక్షణ, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు, గిరిజన పండుగల నిర్వహణ, విశిష్ట సాంస్కృతిక వారసత్వం , పర్యాటకం ప్రచారం కోసం యాత్రలు, గిరిజనుల మార్పిడి సందర్శనల నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదనలు నిర్వహించబడతాయి, తద్వారా వారి సాంస్కృతిక పద్ధతులు, భాషలు ఆచారాలు సంరక్షించబడతాయి. ప్రచారం చేయబడతాయని కేంద్ర మంత్రి బదులిచ్చారు.ట్రాయ్ ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేషన్ పరిపాలనా నియంత్రణలో ఉంటాయని, కేంద్ర ప్రాయోజిత పథకం కింద గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ "గిరిజన పరిశోధనా సంస్థలకు మద్దతిస్తుందని, ఆంధ్రప్రదేశ్‌తో సహా గిరిజన పరిశోధనా సంస్థలకు బహుభాషా విద్య (ఎంఎల్ఈ) ఇంటర్వెన్షన్ కింద గిరిజన భాషల్లో ప్రైమర్‌లను సిద్ధం చేయడానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, ప్రాసలు, మరియు గిరిజన భాషలలో కథలు. ఇంకా, కొత్త విద్యా విధానం చిన్న పిల్లలు వారి ఇంటి భాష మరియు మాతృభాషలో త్వరగా నేర్చుకునేందుకు నిర్దేశిస్తుందని, దీని ప్రకారం, విద్యను అందించడానికి మరియు భాషా పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహుభాషా విధానాన్ని ప్రోత్సహిస్తున్నాయని, విద్యా మంత్రిత్వ శాఖ తెలియజేసినట్లుగా, మంత్రిత్వ శాఖ 2013లో మైసూరులోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ (సి ఐ ఐ ఎల్) కింద అంతరించిపోతున్న భాషల రక్షణ మరియు సంరక్షణ పథకం ప్రారంభించిందని కేంద్ర మంత్రి తెలిపారు.

# కోటికలపూడిలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 3 (వార్తా ప్రభా ప్రతినిధి):** మండల పరిధిలోని కొటికలపూడి గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని టీడీపీ నాయకుడు బండి వెంకట్రావు ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ టాస్ వేసి ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది జట్లు ప్రాతినిథ్యం వహిస్తున్నాయి. పోటీలను పురస్కరించుకుని అతిథులు మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతమైన కొటికలపూడిలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ పోటీలు నిర్వహిస్తున్న వెంకట్రావును అభినందించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. మొదటి రోజు ఉమ్మడి కృష్ణా - విజయనగరం జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, వైస్ ఎంపీపీ - 1 బండి నాగమణి, జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, తేజ, కాజ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదురుపల్లి కూడలిలో వాహనాలు తనిఖీ

**మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు...ఎస్ఐ తిరుమల రావు**



**చేజర్ల ఏప్రిల్ 03 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లి కూడలిలో గురువారం ఎస్సై తిరుమలరావు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఇది ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ అనివార్యంగా వాడాలని పేర్కొన్నారు. రహదారులపై నిర్దేశించిన నియమాలను పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనదారులు రోడ్లపై వాహనాలను ఇష్టానుసారం పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని అందరూ శిస్తుగా నడుచుకోవాలని కోరారు. ప్రజల భద్రతే తమ ముఖ్య లక్ష్యమని అందుకు సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్సై తిరుమలరావు తెలిపారు. వారి వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతకల్లులో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**గుంతకల్లు ఏప్రిల్ 03 (వార్తాప్రభ)** గుంతకల్లు పాత బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం బస్టాండ్ వద్ద అనాథ వ్యక్తి మృతి చెందాడన్నారు. ఆ నలుగురు సేవా సమితి సభ్యులకు సమాచారం అందించామన్నారు. సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంజుల వెంకటేష్, అనాథ శవానికి అంతిమ సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. దీంతో పట్టణ ప్రజలు ఆ సేవాసమితి సభ్యులను అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం కేంద్ర ప్రభుత్వ కుట్రే

**జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా ముస్లిం సమాజానికి చెందిన వక్ఫ్ భూములను ముస్లిముల నుండి లాక్కునేందుకు మోడీ సర్కారు పన్నిన కుట్రలో భాగస్వాములయ్యి మద్దతు పలకడం ద్వారా చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ముస్లిం సమాజానికి వెన్నుపోటు పొడిచారని వైయస్ఆర్ సిపి రాష్ట్ర మైనారిటీ నాయకులు జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ విమర్శించారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14,25,26,29 లకు తూట్లు పొడుస్తూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ఇతర ధర్మాలకు దేనికీ లేని విధంగా ముస్లింలకు చెందిన వక్ఫ్ బోర్డు లో ఇతర ధర్మాలకు చెందిన వారికి అవకాశం ఇస్తున్నారని ఇది ఇది వక్ఫ్ బోర్డుకు ఉన్న అధికారాలను లాక్కోవడమేనని ఇది అన్యాయం అని గౌస్ మొహిద్దీన్ అన్నారు ! ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను ఉల్లంఘించడమే అవుతుందని,నూతన చట్టం ప్రకారం వివాదాస్పద భూమిలో మసీదు ఉన్న చోట ఇది ప్రభుత్వ భూమి అని అధికారి నిర్ణయించి నోటీసు అంటిస్తే అక్కడ మసీదు మూతబడి అది ప్రభుత్వ భూమిగా మారిపోతుందని ఇది దారుణమని గౌస్ మొహిద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా అనేక అంశాలలో ముస్లిం సమాజానికి ద్రోహం జరుగుతున్న ఈ వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇచ్చి టిడిపి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలపై తమకున్న సవతి తల్లి ప్రేమను చూపిందని గౌస్ మొహిద్దీన్ అన్నారు. సత్తువలేని సవరణలు కోరి వాటికి జెపిసి (పార్లమెంట్ సంయుక్త కమిటీ) ఆమోదం తెలిపిందని టిడిపి నాయకులు గొప్పలు చెప్పుకోవడంతో పాటు తామేదో మెహర్బాని చేస్తున్నట్లు విస్తృత ప్రచారం చేస్తున్నారని కానీ వీళ్ళు ప్రతిపాదించిన సవరణలపై ఆమోదం కాదు కదా కనీసం కసరత్తు జరిగినట్లు కూడా దాఖలాలు లేవని ఇలా మోసపూరిత ప్రకటనలతో టిడిపి నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఒకే మాట మీద నిలబడి వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఓటు వేశారని,జేపిసి ముందు కూడా వైసిపి తన వాదనలు వినిపించిదని గౌస్ మొహిద్దీన్ గుర్తుచేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడం ద్వారా టిడిపి ప్రభుత్వం,చంద్రబాబు నాయుడు తమ యొక్క నైజాన్ని చాటుతూ మరోమారు ముస్లిం వ్యతిరేకతను బయటపెట్టారని గౌస్ మొహిద్దీన్ దుయ్యబట్టారు. గతంలో కూడా ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వంలో ఒక ముస్లిం మైనారిటీ మంత్రి లేకుండా పాలన సాగించిన సంగతి తెలిసిందేనని అన్నారు. గత వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేస్తూ రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ముందుకు తీసుకెళుతూ ఉపముఖ్యమంత్రి వంటి అత్యున్నత పదవులతో గౌరవిస్తే నేటి చంద్రబాబు ప్రభుత్వంలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలలో ముస్లిం మైనారిటీలకు తీరని అన్యాయం జరుగుతోందని గౌస్ మొహిద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలందరూ గమనిస్తున్నారని తగిన సమయంలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెపుతారని గౌస్ మొహిద్దీన్ హెచ్చరించారు !

# రాయల్ స్టే గెస్ట్ హౌస్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కదిరి






**కనిగిరి ఏప్రిల్ 3 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం సి ఎస్ పురం పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ టర్ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు గెస్ట్ హౌస్ ను హైదరాబాద్ లోని పఠాన్ చెరువులో గురువారం కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు ప్రారంభించారు. అనంతరం రాయల్ స్టే గెస్ట్ హౌస్ ప్రోప్రైటర్ శ్రీరామ్ శ్రీనివాసులు కదిరి బాబురావు, కదిరి ప్రకాష్ రావులను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ పురం వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పి మల్లికార్జున రెడ్డి, సి ఎస్ పురం మండల వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, ఆనికాలపల్లి సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, శేఖర్, సత్యం, గడ్డం వెంకటేశ్వర్లు, ప్రెస్ మోహన్ తదితరులు పాల్గొని శ్రీరాం శ్రీనివాసులు ను వ్యాపారాభివృద్ధిలో రాణించాలని ఆశీర్వదించారు.

# జన సైనికులకు అండగా ఉంటా సమీక్షలో ఎమ్మెల్యే సుజనా చౌదరి





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జన సైనికులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. పశ్చిమ నియోజకవర్గ జనసేన నేతలతో కృష్ణా పెన్నా మహిళా కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో పశ్చిమ నియోజకవర్గంలోని జనసేన డివిజన్ అధ్యక్షులు, ధార్మిక మండలి సభ్యులు, సమన్వయకర్తలు, సిటీ కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించి జనసైనికుల , నాయకుల సమస్యలను విన్నారు. వారి నుంచి సలహాలు సూచనలను స్వీకరించారు. పది నెలల కూటమిపాలనలో పశ్చిమ లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన నిర్ణయాలను గురించి చర్చించారు. జన సైనికులు జీవనోపాధి మార్గాలు ఎంచుకొని ఆర్థిక అభ్యున్నతి సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జన సైనికులకు సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సుజనా చౌదరి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ పాల్గొన్నారు

# సమాజ శ్రేయస్కరమే దివ్యజ్ఞాన సమాజం ముఖ్య ఉద్దేశం

**ప్రముఖ ఆడిటర్ అప్పాజీ...**




**మచిలీపట్నం ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నైతిక విలువలు దిగిజారిపోతున్న నేటి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడమే దివ్యజ్ఞాన సమాజం యొక్క ప్రధాన ఉద్దేశం అని ప్రముఖ ఆడిటర్ శేషాచార్యులు (అప్పాజీ) అన్నారు. గురువారం సాయంత్రం మచిలీపట్నం ఈడేపల్లి అల్కాట్ దివ్యజ్ఞాన సమాజంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. వారణాసి ముఖ్య కేంద్రంగా దేశవ్యాప్తంగా దివ్యా జ్ఞాన సమాజం బ్రాంచ్ లు నిరంతరం కృషి చేస్తున్నాయని ఆయన తెలియజేశారు. మచిలీపట్నం చెందిన సీనియర్ మెంబర్ సవరం వెంకటేశ్వరరావు ఆల్కాట్ లాడ్జి దక్షిణ భారతదేశం ముఖ్య వ్యాఖ్యాతగా ఎంపిక కావడం మచిలీపట్నానికి గర్వకారణం అని అన్నారు. రాష్ట్ర సమావేశంలో పాల్గొన్నాను కార్యదర్శి కొత్తగుండు రమేష్, సవరం వెంకటేశ్వరరావు, గుడిసెవ మురళీధర్ ను సమాజం తరపున సన్మానించారు. దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం మచిలీపట్నంలోని విద్యాసంస్థలలో దివ్యా జ్ఞాన సమాజం యొక్క ప్రబోధాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఇతరులకు హాని చేసే విధంగా కాకుండా ఇతరులకు సహాయపడే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మూసిపోయిన సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కారుమూరి రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఉడుత్త శ్రీనివాసరావు, ఎం వివి రామాంజనేయులు బాబు తదితరులు పాల్గొన్నారు. 139 సంవత్సరాల సుదీర్ఘ సేవలో మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం చేసిన కార్యక్రమాలు కరపత్రాన్ని గౌరవ అధ్యక్షులు ఆడిటర్ అప్పాజీ ఆవిష్కరించారు.

# పాతబస్తీలో హద్దులు దాటుతున్న పండ్ల వ్యాపారులు

**ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారాని రంగంలో దిగిన వన్ ట్రాఫిక్ పోలీసులు**





**విజయవాడ పశ్చిమఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ట్రాఫిక్ పోలీసుల మానవత్వం హ్యాకర్లు కి అలుసుగా మారిందనే చెప్పాలి. పలుమార్లు పండ్లు వ్యాపారులకు హద్దులు పెట్టి దాన్ని దాటొద్దని మానవీయ కోణంలో సలహా ఇచ్చారు. ఐనా ట్రాఫిక్ పోలీసులు మాటను ఖాదరు చేయని పండ్ల వ్యాపారులు ""కుక్క తోక వంకర"“అనే విషయాన్ని గుర్తు చేస్తూ వారికి తోచిన రీతిలో ముందుకు జరిగీ.. జరిగీ పోలీసులు గీచిన లక్షణ రేఖదాటుతున్నారు. సహనం కోల్పోయిన ట్రాఫిక్ పోలీసులు గురువారం మరోసారి రంగంలో దిగారు. ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్ ఉత్తర్వుల మేరకు వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్ర రావు సూచన ప్రకారం కె.ఆర్ మార్కెట్ దగ్గర అడ్డదిడ్డంగా పెట్టి ఉన్న ఫ్రూట్స్ దుకాణదారులను ఒక క్రమ పద్ధతి ప్రకారం పెట్టించి, ముందుకు తోపుడు బండ్లు జరిపి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని సదరు దుకాణదారులను కౌన్సిల్ నిర్వహించారు. అలాగే వన్ టౌన్ లోని భవనారాయణ వీధిలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న రోడ్డు పక్కన కలిగి ఉన్న చిన్న చిన్న షాపులను తొలగించి మరియు రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సిఐ ఉమామహేశ్వరరావు, ఎస్ఐ శ్రీధర్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ గోపి, తిరుపతి, కానిస్టేబుల్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయూప నిరసన



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 3 (వార్తా ప్రభ ప్రతినిధి):** నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వద్ద ఉద్యోగులు బుధ, గురువారాల్లో ఉదయం మొదటి డ్యూటీ నుంచి ఎర్ర బాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ముఖ్యంగా 1/2019 సర్క్యులర్ ను అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలంగా పరిష్కారం కాని, పెండింగ్ లో ఉన్న నైట్ ఔట్ అలవెన్స్, డీఏలు, న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిపో సెక్రటరీ పి.శ్రీనివాసరావు, డిపో చైర్మన్ కె.నరసింహారావు, డిపో అధ్యక్షుడు బి.వి.ఆంజనేయులు, డిపో ప్రచార కార్యదర్శి ఎం.సిహెచ్.మోహన్, డిపో వైస్ ప్రెసిడెంట్ బి.నాగేశ్వరరావు, కోశాధికారి వి.ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, జిల్లా నాయకుడు వి.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి - పళని మధ్య ఆర్టీసీ సర్వీసు ప్రారంభం

- బస్సు సర్వీసు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- షష్ట షణ్ముఖ యాత్ర సందర్భంగా పళనిలో భక్తులకు ఇచ్చిన హామీని నెరవేర్చిన పవన్ కళ్యాణ్





**తిరుపతి, ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుపతి–పళని ఆధ్యాత్మిక క్షేత్రాల మధ్య ఆంధ్రప్రదేశ్ నుంచి నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం ప్రారంభించారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఈ ఏడాది ఫిబ్రవరిలో తమిళనాడులో షష్ట షణ్ముఖ యాత్ర చేపట్టాను. యాత్రలో భాగంగా పళని కొండపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్నాను. ఈ సందర్భంగా అక్కడి భక్తులు పళని నుంచి తిరుపతికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోందని, రెండు, మూడు బస్సులు మారాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తమిళనాడు స్టేట్ కందన్ ఛారిటబుల్ ట్రస్ట్, పళని టౌన్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు బాలాజీ, సుబ్రహ్మణ్యం వినతి పత్రం అందించారు. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా... ఆ మురగన్ ఆశీస్సులతో అరగంటలోనే అనుమతి లభించింది.

**505 కిలోమీటర్లు... 680 రూపాయలు** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో తిరుపతి–పళని మధ్య రెండు లగ్జరీ బస్సులతో సర్వీసులు ప్రారంభించాం. తిరుపతి నుంచి పళనికి, పళని నుంచి తిరుపతికి ఒకే సమయంలో ఈ రెండు బస్సులు మొదలవుతాయి. 505 కిలోమీటర్ల ఈ ప్రయాణం దాదాపు 11 గంటలపాటు సాగుతుంది. తిరుపతి నుంచి రాత్రి 8 గంటల సమయంలో మొదలైన బస్సు చిత్తూరు, క్రిష్ణగిరి, ధర్మపురి మీదుగా ఉదయం 7 గంటల సమయంలో పళని చేరుకుంటుంది. అలాగే పళని నుంచి రాత్రి 8 గంటల సమయంలో మొదలైన బస్సు తిరుపతికి ఉదయం 7 గంటల సమయంలో చేరుకుంటుంది. భద్రతతో కూడిన ప్రయాణం ఇవ్వాలని ఈ సర్వీసులను ప్రారంభించాం. పెద్దలకు రూ.680, చిన్నపిల్లలకు రూ. 380గా టికెట్ ధరలు నిర్ణయించారు. ఇది కలియుగ దైవం వెంకన్న భక్తులకు, అలాగే మురగన్ ఆరాధించే భక్తులకు అనుసంధానంగా నిలుస్తుంద"ని అన్నారు.

**భక్తుల అభీష్టం మేరకు బస్ సర్వీసు ::- మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , రవాణా శాఖ మంత్రి**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ "తిరుపతి – పళని రెండు ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు. ఈ రెండు క్షేత్రాలను కలుపుతూ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. భక్తుల అభీష్టం మేరకు ఈ సర్వీసును అందించడం వల్ల అందరికీ మేలు కలుగుతోంది. రెండు రాష్ట్రాల భక్తుల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పాటుకు ఇది బాటలు వేస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు , ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు , ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ , ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## 'నేషనల్ లెవెల్ హాకథాన్' కు ముఖ్య అతిథిగా హాజరవ్వాల్సిందిగా హెూంమంత్రికి ఆహ్వానం



**అమరావతి ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏప్రిల్ 12న అమరావతిలోని విట్–ఏపీ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించే 'నేషనల్ లెవెల్ హాకథాన్' కు ముఖ్య అతిథిగా హాజరవ్వాల్సిందిగా ఆహ్వానించారు. యువత టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ పట్ల ఆసక్తి కలిగించే దిశగా నేషనల్ సైబర్ సెక్యూరిటీ రీసెర్చ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు వచ్చి యంగ్ టాలెంట్ ను అభినందించాలని నిర్వాహకులు కోరారు.

# కోర్టుకు హాజరవుతారా ? జైలుకు పంపమంటారా

- సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై హైకోర్టు ఆగ్రహం...
- మధ్యాహ్నం వరకు కోర్టు లో ఉండాలంటూ ఆదేశాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైకోర్టు కోర్టు ఆర్డర్ ఇల్లీగల్ అంటూ బాధితురాలిపై క్రిమినల్ కేసు నమోదు చేయించిన జిల్లా కలెక్టర్. తనకున్న అధికారాన్ని ఉపయోగించి బాధితురాలుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించడాన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం. తన ఇల్లు మిడ్ మానేరు లో పోయిందని ఆర్అండ్ఆర్ చట్టం ప్రకారం తనకు పునరావాసం కల్పించాలంటూ హైకోర్టు ఆశ్రయించిన రాజన్నసిరిసిల్ల జిల్లా అనుపురం గ్రామానికి చెందిన వనపట్ల కవిత అనే నిర్వాసితురాలు.సుదీర్ఘ కాలం విచారణ అనంతరం కవిత కు అర్అండ్ఆర్ ప్యాకేజి ప్రకారం పునరావాసం కల్పించాలని తీర్పునిచ్చిన న్యాయస్థానం కోర్టు తీర్పు మేరకు తనకు పునరావాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరిన బాధితురాలు కోర్టు ను తప్పుతోవ పట్టించి ఇల్లీగల్ ఆర్డర్ తీసుకొచ్చారన్న అభియోగంతో పిటిషనర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వేములవాడ ఆర్డీవోకు లిఖితపూర్వక ఆదేశాలు కలెక్టర్ ఇచ్చారు.కలెక్టర్ ఆదేశాలతో బాధితురాలు కవితపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు.తనకు జరిగిన అన్యాయంపై తిరిగి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన కవిత. కోర్టు తీర్పు ను ధిక్కరించండమే కాకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడి కేసు నమోదు చేయడంపై హైకోర్టు సీరియస్ అయింది కలెక్టర్ ను కోర్టుకు అటెండ్ కావాలని ఆదేశాలిచ్చిన న్యాయమూర్తి. ఈ రోజు ఉదయం కోర్ట్ కి హాజరు కావాల్సి ఉండగా గైర్హాజరైన కలెక్టర్, మధ్యాహ్నం వరకు కోర్టులో ఉండకపోతే జైలుకు పంపుతామని ప్రభుత్వ తరపు న్యాయవాదికి తెలిపిన న్యాయమూర్తి.మధ్యాహ్నం కోర్టుకు హాజరైన కలెక్టర్,2 గంటల పాటు కోర్టులో నిల్చోపెట్టి తీవ్ర స్థాయిలో గౌరవ న్యాయమూర్తి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.న్యాయస్థానం ఇచ్చిన తీర్పు తప్పు అని ఎలా అంటారు..? బాధితురాలిపై కేసు ఎలా నమోదు చేస్తారంటూ న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.కోర్టు ధిక్కరణ కింద జైలుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారా..? అంటూ కలెక్టర్ ను అడిగిన న్యాయస్థానం.తాము మాట్లాడిన మాటలు తప్పేనని ఒప్పుకొని కలెక్టర్ బేషరతు క్షమాపణ కోరారు.క్షమాపణ చెప్పిన బాధితురాలిపై కేసు నమోదు చేయించిన ఘటనలో చర్యలకి సిద్ధంగా ఉండాలన్న న్యాయస్థానం.కోర్టు సమయం ముగియడంతో విచారణ వాయిదా పడింది.

# రెడ్ బుక్ పేరు వినగానే ఒకరికి గుండెపోటు... మరొకరికి బాత్రూమ్ లో పడి చేయి విరిగింది!

- చట్టాలను ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్
- వారి మాదిరిగా ప్రతిపక్షనేత ఇళ్లకు తాళ్లు కట్టడం లేదు... స్వేచ్ఛగా తిరగనిస్తున్నాం
- పాస్టర్ ప్రవీణ్ మృతి విషయంలో పారదర్శకంగా దర్యాప్తు
- సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయని వాడు, ప్రజలను కలవని వాడు మాకు చెబుతాడా?
- ఉండవల్లి విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



**మంగళగిరి: ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసిపి నాయకులు బెంబేలెత్తుతున్నారు, ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరిగింది. చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలచేసింది. మేము అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాం. మేము ప్రతిపక్షనేత ఇంటిగేటుకు తాళ్లు కట్టలేదు, తప్పుడు కేసులు బనాయించడం లేదు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువగా జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ఆయన స్వేచ్ఛగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం కల్పిస్తున్నాం. వారు తప్పుడు ప్రచారం చేస్తే ఎలా తిప్పికొట్టాలో మాకు తెలుసు. **తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా** కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35వేలమంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సిబిజి ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరువు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసిపి వారికి కడుపుమంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా. **జగన్ కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు**సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది? ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అయిదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదు.

**విజనరీ – ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది!**విజనరీ లీడర్ కు – ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది. ప్రపంచంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా మనబిడ్డలను సిద్ధం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. 1994లో చంద్రబాబు తొలిసారి సిఎం అయినప్పుడు కొందరు ప్రత్యర్థులు కంప్యూటర్లు అన్నం పెడతాయా అంటూ అవహేళన చేశారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఐటి ఎన్నిలక్షలమంది యువత ఉద్యోగాలు చేస్తున్నారో కళ్లముందు కన్పిస్తోంది. చంద్రబాబునాయుడు ఎంతో ముందుచూపుతో ఆలోచించి ఐటి టవర్, ఐఎస్ బి, జీనోమ్ వ్యాలీ, అవుటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్పోర్ట్ వంటివాటిని అభివృద్ధి చేశారు. ఫలితంగా ఈరోజు హైదరాబాద్ అంతర్జాతీయస్థాయి నగరంగా తయారైంది. విభజిత ఆంధ్రప్రదేశ్ ను అదేస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. నిరుపేదలను పేదరికం నుంచి శాశ్వతంగా బయటకు తేవాలన్న లక్ష్యంతో పి4 విధానానికి రూపకల్పన చేసి, ఇటీవల ప్రారంభించారు. **రైతులకు న్యాయం చేసే బాధ్యత మాది**రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వరికి సంబంధించి గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడమేగాక కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్న ధాన్యానికి ఎప్పటికప్పుడే డబ్బు రైతుల ఖాతాల్లో జమచేస్తున్నాం. తక్కువ ధర పలికే కొన్నిరకాల మిర్చి కనీస మద్ధతుధర రూ.11,500 అందజేస్తున్నాం. పసుపు ధరలకు సంబంధించి నేను దృష్టిసారించా అని పేర్కొన్నారు.

# మహిళల భద్రత, రక్షణే మా ప్రభుత్వ ధ్యేయం

విజయవాడలో వన్ స్టాప్ సెంటర్ ప్రారంభం

-గుమ్మిడి సంధ్యారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి



**విజయవాడ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళల హక్కుల భద్రత, రక్షణకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ ల మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి తెలిపారు.. విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ కొత్త భవనాన్ని గురువారం సాయంత్రం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ లో 11 నుంచి 13 మంది వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ వన్ స్టాప్ సెంటర్ 24 గంటలపాటు బాధిత మహిళలకు అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా నిర్మించే భవనాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల రక్షణకు ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకోసం ప్రత్యేకమైన చర్యలు చేపడుతున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాయన్నారు. మోసగించబడిన మహిళలకి న్యాయపరంగా, కుటుంబపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేలా వన్ స్టాప్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. ఒక మహిళగా ఇంట్లో చెప్పుకోలేని విషయాలు ఇక్కడ ఉన్న మహిళా అధికారులకు చెప్పుకోవచ్చన్నారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా మహిళలకి రక్షణతోపాటు వారికి అందవలిసిన న్యాయం, ఆసుపత్రి సౌకర్యాలు కల్పించి బాధిత మహిళకు వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. దీనికోసం మా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వారు భద్రంగా ఉన్నామని అనుకున్నప్పుడు మాత్రమే వారిని తిరిగి వారి గృహానికి పంపిస్తామన్నారు. గుంటూరులో శక్తి సదన్ మహిళా వసతి గృహాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. వన్ స్టాప్ సెంటర్ లో మహిళలకు సలహాలు, సూచనలు అందిస్తామన్నారు... వన్ స్టాప్ సెంటర్ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళల, పిల్లల భద్రత మా ప్రభుత్వానికి అతి ముఖ్యమైన అంశాలన్నారు. 5,600 అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో 960 మంది సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. బాధిత మహిళలు వన్ స్టాప్ సెంటర్ కు వచ్చి రక్షణ పొందవచ్చని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలతో మహిళల మీద వేధింపులు, దాడులు ఏం జరిగినా వారికి పూర్తి రక్షణ కోసం ప్రభుత్వం పరంగా వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడ మహిళా పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటూ, వైద్యపరంగా, న్యాయపరంగా రక్షణ కల్పిస్తూ సలహాలు సూచనలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి, డైరెక్టర్ ఎం. వేణుగోపాల రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ దాసరి శ్రీలక్ష్మి, డీసీపీ (అడ్మిన్) సరిత తదితరలు పాల్గొన్నారు.

# ఐదవ రోజు భారతీ తీర్థ మహా స్వామి జన్మదినోత్సవ వేడుకలు



**విజయవాడ సెంట్రల్, ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శృంగేరీ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహా స్వామి వారి 75వ జన్మదినోత్సవ వేడుకలు సత్యనారాయణపురంలోని గాయత్రీ కళ్యాణ మండపంలో ఐదవ రోజు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా గురువారం వేద సప్తాహము మరియు వేదశాస్త్ర పండిత సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశం వేదభూమి అని.. ఇక్కడ సనాతన వైదిక ధర్మ పరిరక్షణకు ఎన్నో పీఠాలు వెలిశాయన్నారు. భారతీయ ధార్మిక సంపత్తికి రక్షణ కవచంగా నిలిచాయని తెలిపారు. అలాంటి వాటిలో మహిమాన్విత మైనది శృంగేరిలోని శారదా పీఠం అని చెప్పుకొచ్చారు. శంకర భగవత్పాదుల నుంచి కొనసాగుతున్న గురు పరంపరలో ఎందరో సిద్ధపురుషులు, తపోధనులు జగద్గురువులుగా భరతజాతికి ధార్మిక మార్గాన్ని నిర్దేశిస్తున్నారని మాట్లాడారు. ఆ పరంపరలో 36వ



జగద్గురువులుగా భాసిల్లుతున్న శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి వారు 75 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీచరణులకు జన్మదినోత్సవ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కావున భక్తజన కోటి వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పలువురు వేద పండితులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శర్వాణి మూర్తి, నాయకులు దోనేపూడి శ్రీనివాస్, జె. కె. సుబ్బారావు, చల్లా సుధాకర్, వేద పండితులు పాల్గొన్నారు

# సిద్ధు జొన్నలగడ్డ జాక్.. ట్రైలర్ ఎలా ఉందంటే?




టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ వరుస హిట్స్ తో ఫుల్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన తన కొత్త మూవీ జాక్ తో ఏప్రిల్ 10వ తేదీన థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఆ సినిమాలో బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటిస్తున్నారు.శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న జాక్ మూవీ షూటింగ్ పూర్తైంది. దీంతో రిలీజ్ కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు మేకర్స్. అదే సమయంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు. ఇప్పటికే మూవీపై ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ అవ్వగా.. జాక్ ట్రైలర్ ను గురువారం ఉదయం రిలీజ్ చేశారు.ఈస్ట్, నార్త్, సౌత్, వెస్ట్.. ఫోర్ సిటీస్.. ఫోర్ టెర్రరిస్ట్స్.. అంటూ ప్రకాష్ రాజ్ చెబుతున్న డైలాగ్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. నలుగురు టెర్రరిస్టులను పట్టుకునేందుకు టీమ్ ను సెట్ చేస్తారాయన. అదే సమయంలో క్రేజీ డైలాగ్ తో సిద్ధు ఎంట్రీ ఇచ్చారు. ఆయన బయట జాలిగా కనిపిస్తూ.. రకరకాల వేషాలతో కనిపించి సందడి చేశారు.అండర్ కవర్ ఆపరేషన్ చేసేందుకు సిద్ధూ.. మారువేషాల్లో తిరుగుతున్నట్లు తెలుస్తోంది. తన మిషన్ బటర్ ఫ్లై అని చెబుతాడు. ప్రైవేట్ స్పై ఏజెంట్ అని అర్థమవుతోంది. అప్పుడే హీరోయిన్ తో లవ్ లో పడతాడు. అయితే అసలు జాక్ కు మిషన్ కు ఏంటి సంబంధం? ఏం జరిగింది? టెర్రరిస్టులను పట్టుకున్నారా? అనేది సినిమాగా తెలుస్తోంది.అయితే సిద్ధు తన యాక్టింగ్ తో మరోసారి మెప్పించారు. తన కామెడీ టైమింగ్ తో అలరించారు. తన మార్క్ ను చూపించారు. ఆయన లుక్స్ ఎప్పటిలాగానే క్రేజీగా ఉన్నాయి. ప్రకాష్ రాజ్ తో సంభాషణలు బాగున్నాయి. యాక్షన్ సన్నివేశాల్లో హీరో అదరగొట్టారు. యాక్షన్, ఫన్.. రెండు సమానంగా పంచనున్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో కంటెంట్ స్పెషల్ గా ఉంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్.. బాగుందనే చెప్పాలి. నిర్మాణ విలువలతోపాటు సినిమాటోగ్రఫీ అదిరిపోయాయి. కొంచెం క్రాక్ అని ట్యాగ్ లైన్ ఇవ్వగా.. అందుకే తగ్గట్లే మూవీ ఉంటుందని ట్రైలర్ చెబుతోంది. సినిమాపై ఉన్న అంచనాలను పెంచుతోంది. మరి జాక్ మూవీ ఎలాంటి హిట్ అవుతుందో.. సిద్ధు ఎలా అలరిస్తారో వేచి చూడాలి.

# ఆనందంతోనే అందం.. అక్కినేని కోడలు కొత్త బ్యూటీ టిప్స్

అక్కినేని కొత్త కోడలు, హీరో నాగ చైతన్య భార్య శోభిత ధూళిపాళ ఎలాంటి డ్రెస్ వేసుకున్నా అందరినీ ఆకట్టుకుంటూ ఉంటుంది. సినీ ఇండస్ట్రీలో ఉన్నప్పుడు అందరూ మేకప్ తప్పనిసరిగా వాడుతుంటారు. కొంతమంది సౌందర్య సాధనాల కోసమే లక్షల్లో ఖర్చు పెడతారు. అయితే శోభిత మాత్రం తనకు ట్రెడిషనల్ సౌందర్య ఉత్పత్తులే ఇష్టమని, అవే తనను మరింత అందంగా ఉంచుతాయని అంటోంది.రీసెంట్ గా వోగ్ బ్యూటీ స్కోప్ తో మాట్లాడిన శోభిత తన బ్యూటీ సీక్రెట్స్, తన చర్మ సంరక్షణకు తీసుకునే జాగ్రత్తల గురించి మాట్లాడింది. ఈ సందర్భంగా శోభిత అందంగా కనిపించాలంటే ముందు మనసు ఆనందంగా ఉండాలని, అప్పుడే ముఖం మరింత అందంగా కనిపిస్తుందని, ఆత్మ విశ్వాసం కూడా మనల్ని అందంగా చూపిస్తుందని అసలైన అందం లోపల నుంచే వస్తుందని శోభిత చెప్తోంది.తాను తన చర్మ సంరక్షణ కోసం బ్యూటీ ప్రొడక్ట్స్ పై ఆధారపడనని, సాధారణంగా ఇంట్లో ఉండే వస్తువులతోనే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకుంటానని శోభిత అంటోంది. తన చర్మం ఒక్కోసారి నార్మల్ గా, మరోసారి పొడిబారుతూ ఉంటుందని దాని వల్ల తన పెదవులు వాతావరణంతో సంబంధం లేకుండా పొడి బారుతుంటాయని చెప్పింది. మొదట్లో ఆ సమస్యను అధిగమించడానికి ఎన్నో రకాల లిప్ బామ్స్, లిప్ మాస్కులు వాడానని, అయినా ఫలితం లేదని శోభిత తెలిపింది.దీంతో పెదవులకు నెయ్యి రాసుకోవడం మొదలుపెట్టానని, నెయ్యి రాసుకుంటున్న దగ్గరనుంచి తన పెదవుల్లో మార్పు మొదలైందని, అప్పట్నుంచి ప్రతీ రోజూ ఉదయం లేవగానే తాను మొదటిగా చేసే పని అదేనని శోభిత చెప్పింది. నెయ్యి రాసుకోవడం వల్ల పెదవులకు సహజంగానే తేమ అంది, మంచి రంగును అందిస్తాయని చెప్తోంది.పొడిబారిన చర్మానికి తాను కొబ్బరి నూనెను వాడతానని, దాని వల్ల దద్దుర్లు , దురద లాంటివి రావని, కొబ్బరినూనె మంచి మాయిశ్చరైజర్ గా పని చేస్తుందని శోభిత తెలిపింది. పొడిబారే చర్మతత్వం వల్ల తన జుట్టు కూడా వెంటనే పొడిబారుతుంటుందని దానిక్కూడా తాను కొబ్బరినూనెనే వాడతానని చెప్తోంది. నూనె తో కొన్ని నీళ్లు కలిపి దాన్ని జుట్టుకు స్ప్రే చేస్తే జుట్టు మళ్లీ నార్మల్ గా మారుతుందని తెలిపిన శోభిత, జుట్టుకు కొబ్బరినూనె తో మర్దనా చేసుకోవడం వల్ల తనకున్న మైగ్రేన్ సమస్య నుంచి బయటపడినట్టు తెలిపింది.

# మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

**● మైనారిటీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ రబ్బాని గుడివాడలో అంజుమన్ భవన్... షాదీ ఖానా ప్రాంతాల పరిశీలన... ● మైనార్టీ సోదరులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే రాము కృషి : టిడిపి నేత వెనిగండ్ల రామకృష్ణ**



**గుడివాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఆ దిశగా ఎమ్మెల్యే రాము సూచనలతో గుడివాడలో మైనారిటీ సోదరుల సంక్షేమానికి జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేస్తామని కృష్ణాజిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని అన్నారు. కృష్ణాజిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని గుడివాడ పట్టణంలో గురువారం ఉదయం పర్యటించారు. టిడిపి నాయకుడు వెనిగండ్ల రామకృష్ణ (నాని), మరియు గుడివాడ మైనార్టీ పెద్దలతో కలిసి ఓల్డ్ బైపాస్ రోడ్డులోని అంజుమన్ భవన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను రబ్బానీ పరిశీలించారు. భవనంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు.. రబ్బాని మరియు వెనిగండ్ల రామకృష్ణకు వివరించారు. గుడివాడ మైనార్టీ పెద్దల విజ్ఞప్తుల మేరకు అంజుమన్ భవన్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా.. మున్సిపల్ అధికారులకు మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ పలు సూచనలు చేశారు. అనంతరం బైపాస్ రోడ్డులోని షాదీ ఖానా భవన పరిసరాలను పరిశీలించిన రబ్బాని.. భవన నిర్మాణానికి అంచనాలు రూపొందించి తమకు పంపాల్సిందిగా మున్సిపల్ అధికారులకు చెప్పారు. ఈ పర్యటనలో మున్సిపల్ డి.ఈ సతీష్ చంద్ర, ఏ.ఈలు రాజేష్, శివాజీ, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ జానీ, షేక్ ఇబ్రహీం, సయ్యద్ మున్వర్, సయ్యద్ జబీన్, మహమ్మద్ రఫీ, షేక్ సర్కార్, రహీం, రబ్బాని, కరీముల్లా, టిడిపి నాయకుడు పట్టపు చిన్న, పలువురు మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

# అడుసుమిల్లి నాగయ్య విగ్రహా ఆవిష్కరణ



**కంకిపాడు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** కీర్తిశేషులు అడుసుమిల్లి నాగయ్య విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని శుక్రవారం కోలవెన్ను గ్రామంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల జగదీష్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పూర్వపు రోజుల్లో 6 వంచి 10వ తరగతి వరకు చదువుల కోసం కిలోమీటర్ల దూరం వెళ్లి విద్యార్థులు చదువుకోవలసిన పరిస్థితి. ఇటువంటి పరిస్థితిని గ్రామాల్లోని విద్యార్థులకు తొలగించాలని దృఢ సంకల్పంతో అడుసు మిల్లి వారి భూములు ఉదారంగా జిల్లా పరిషత్ పాఠశాల స్థాపనకు సేకరించి పాఠశాల నిర్మాణానికి నాంది పలికారు. ఈ రోజున వేలాది విద్యార్థులు విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారంటే, పేదవారికి విద్య అందుబాటులో ఉండాలని అడుసుమిల్లి నాగయ్య చేసిన కృషి ఫలితమేనని పేర్కొన్నారు. ఆయన చేసిన కృషికి గాను అడుసుమిల్లి నాగయ్య విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని అడుసుమిల్లి పెద్ద వెంకటనారాయణ జిల్లా పరిషత్ పాఠశాల నందు మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ మరియు మండలంలోని కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అడవిరాములపాడు పెట్రోల్ బంక్ సీజ్

**● గత 3 నెలల నుండి డీజిల్ పంప్ లో హెచ్చుతగ్గులను గుర్తించిన వినియోగదారులు**



**నందిగామ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని అడవి రావులపాడు గ్రామంలో గల నయారా పెట్రోల్ బంక్ ను తూనికల కొలతలు రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు సీజ్ చేశారు.నయారా పెట్రోల్ బంక్ లో రీడింగ్ తేడాలు, కొలతలలో హెచ్చుతగ్గులు తేడాలపై వినియోగదారులు పెట్రోల్ బంక్ వద్ద ఆందోళన చేయ గా అది మీడియా వారి ద్వారా ఉన్నత అధికారుల కు తెలియగా దానికి స్పందించిన తూనికల కొలతల శాఖ అధికారులు పెట్రోల్ బంక్ లో తనిఖీలు చేశారు.నయారా బంక్ వద్ద డీజిల్ ఆయిల్ మోటార్ పంపు ఆన్ చేసినపుడు డీజిల్ పంపు రీడింగ్ హెచ్చు తగ్గుల ను లీటరు కు 7.76 రూ., అంటే 0.8 పాయింట్లు తేడా మోటారు జంప్ టెక్నిక్ ను అధికారులు గుర్తించారు.గత 3 నెలల నుండి ఇలా జరుగుతుందని , మోసపోయామని నయారా బంకు యాజమాన్యం పై డీజిల్, పెట్రోల్ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తదుపరి అనుమతులు వచ్చేవరకు నయారా పెట్రోల్ డీజిల్ బంక్ లో అమ్మకాలు నిలిపివేయాలని , బంకును సీజ్ చేస్తున్నామని తూనికలు ,కొలతల శాఖ అధికారులు తెలియజేశారు. ఈ తనిఖీలో పి.డి.యస్. డిప్యూటీ తాహాశీల్దార్ రామ్మూర్తి రెడ్డి,జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారులు భాను ప్రసాద్ వారి సిబ్బంది పాల్గొన్నారు.



విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గొల్ల నరసింహ యాదవ్ కి నున్న గ్రామ యాదవ సంఘం తరపున గన్నవరం నియోజకవర్గం బీసీ సెల్ కమిటీ సభ్యులు కందుల లీలా కృష్ణ యాదవ్ మరియు విజయవాడ రూరల్ మండలం తెలుగు యువత అధ్యక్షులు గంపా శ్రీనివాస్ యాదవ్, తాటి శ్రీనివాసరావు, చిమట శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపిన చిత్రం -విజయవాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :

# ఆస్తి పన్ను పెంపుదలకు సంబంధించిన మున్సిపల్ సవరణ చట్టం 44/2020 రద్దు చేయాలి

**● గుడివాడ రేట్ పేయర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి..**



**గుడివాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం ఆస్థి పన్ను మదింపు విధానాన్ని మార్చుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం 1965, మున్సిపల్ కార్పోరేషన్స్ చట్టం 1955, విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ చట్టం 1979, విజయవాడ కార్పోరేషన్ చట్టం 1981 మరియు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టం 1994లను సవరణ చేస్తూ ది.23.11.2020న ఆర్డినెన్సు నెం.16/2020ని విడుదల చేసింది. ఈ ఆర్డినెన్సును సవరణ చట్టం 44/20గా అసెంబ్లీలో ఆమోదించారు. ఈ సవరణ చట్టమునకు ది.24.12.2020 తేదీన గవర్నర్ ఆమోదం పొంది ది.31.12.2020న గెజిట్ లో ప్రచురితమైంది. అప్పటి వరకు ఆస్థి పన్ను విధింపు అద్దె విలువలపై విధానాన్ని మార్చుతూ, ఆస్థి మూల విలువపై ఆస్థి పన్ను మదింపు చేసే నూతన విధానాన్ని ఈ చట్టం ద్వారా ప్రవేశ పెట్టారు. దీని అమలు కోసం ది.24.11.2020న రూల్స్ రూపొందించి జి.ఓ.ఎం.ఎస్.నెం. 198ను విడుదల చేసారు. మరో విషయం, కేపిట్ విలువ అనేది ఆస్థి రిజిస్ట్రేషన్ సమయంలో రిజిస్ట్రేషన్ విలువలను నిర్ధారించుటకు ఏ.పీ. రివిజన్ ఆఫ్ మార్కెట్ విలువ గైడ్ లైన్సు రూల్స్ 1998 ప్రకారం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు రూపొందించే మార్కెట్ విలువ. ఈ విలువలను ప్రభుత్వాలు దాదాపు ప్రతి సంవత్సరం పెంచుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా యిటీవలె పెంచింది. ఆస్థి పన్ను మదింపునకు అద్దె విలువ కాకుండా ఆస్థి విలువ ఆధారంగా పన్ను విధించుట వలన రిజిస్ట్రేషన్ విలువ పెరిగినప్పుడల్లా ప్రతి సంవత్సరం ఆస్థి పన్ను 15% చొప్పున పెంచుతున్నారు. దీని వల్ల దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 100% నుండి 300% వరకు పెరిగినవి. ఈ విధానమును నాడు ప్రతి పక్షంగా వున్న నేటి ప్రస్తుత ప్రభుత్వములోని పార్టీలు వ్యతిరేకించినవి. తాము అధికారంలోనికి వస్తే ఆస్థి పన్నును సమీక్షిస్తామని హామీయిచ్చినవి. ప్రజలకు భరించలేని ఈ విధానమును ప్రభుత్వం 44/2020 సవరణ చట్టమును రద్దు చేయాలి అని ఏప్రిల్ 1వ తేది నుండి పెరుగుచున్న 15% ఆస్థి పన్ను పెంపుదలను నిలిపివేయాలని "ది గుడివాడ రేట్ పేయర్స్ అసోసియేషన్" కోరుచున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి అయిన చోడవరపు విజయ కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేసారు.

**కొన్ని ఉదాహరణలు.. :** 2020-21 సం.లో 1,057 కోట్లగా వున్న ఆస్థి పన్ను 2024-25సం.కు 2,109 కోట్లకు పెరిగింది. అంటే నాలు గు సంవత్సరములకు 82.27% పెరిగి ప్రజలపై 950 కోట్ల అదనపు భారం పడింది. విశాఖపట్టణంలో ఒక అపార్టుమెంటులో 900 చ.అ. ప్లాటు కల్గిన సాధారణ వ్యక్తికి 2020-21 సం.కు చెల్లించిన పన్ను రూ.3,834/-, కొత్త విధానం వల్ల ఆ పన్ను రూ.4,410/-లు పెరిగిం ది. 2022-23లో సం.లో రూ.5,072లకు, 2023-24సం.కు రూ.5,534కు, 2024-25 సం.కు రూ.6,364 లకు పెరిగింది. గుం టూరులో పట్టాభిపురానికి చెందిన ఒక పేద కుటుంబం పాత విధాన ములో రూ.780/- లు పన్ను చెల్లించగా, కొత్త విధానములో రూ.1, 363/- లకు పెరిగింది. దాదాపు 74.86% పెరుగుదల నాలుగు సంవత్సరములు పెరుగుట జరిగింది. విజయవాడ గవర్నరుపేటలో ఒక మూడంతస్తుల వాణిజ్య భవనమునకు పాత పద్ధతిలో రూ.55,608/-లు పన్ను చెల్లించగా, కొత్త విధానములో నాలుగు సంవత్సరములలో రూ.89,918/-లు పెరిగింది. గుడివాడలో కూడా రూ.7,356/-లు పన్ను కొత్త విధానములో రూ.13,765/-లకు పెరిగింది.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

**● పినపాకలో రూ.56.65 లక్షలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**







**జి.కొండూరు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అన్నారు.మండలంలోని పినపాక గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.18.25 లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ.18.40 లక్షల ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 8 మినీ గోకులం షెడ్లను నిర్మించినట్లు తెలిపారు. ఒక్కో షెడ్ నిర్మాణానికి రూ.2.30 లక్షలు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పి.ఎం.ఏ.జె.వై) నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణాని కి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.25 కోట్లతో రహదారుల అభివృద్ధి చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి సర్కారు అధికారం చేపట్టిన వెంటనే గుంతల రోడ్ల కు మరమ్మతులు చేపట్టిందని అన్నారు.ఇంకా కొన్ని రహదారులు పునఃనిర్మించాల్సి ఉందనీ,ఇందుకు గానూ మరో రూ.2000 కోట్లతో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధి కి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు పీ4 విధానంతో ఆర్థిక అసమానతలు తగ్గించి,పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేకమైన దృష్టి పెట్టారన్నారు. అమరావతి నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు, రైతులకు ఉపాధి-ఆదాయం లభించనుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్,ఉపాధి హామీ పథకం ఇంచార్జి ఏపిడి వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ కుమార్, హౌసింగ్ ఏఈ,గ్రామ పంచాయితీ కార్యదర్శి పి.వీరబాబు,స్థానిక తెదేపా నాయకులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, గరికపాటి జయపాల్,వుయ్యూరు నరసింహారావు, అంకెం ఇందిరా ప్రియదర్శిని, వేములకొండ వెంకటేశ్వరరావు,గాలి శ్రీనివాసరావు, కలేకూరి రవికుమార్,గుండమాల రవి కుమార్, నక్కన బోయిన జగదీష్,మాజీ సర్పంచ్ గరికిపాటి స్వామి దాసు, పచ్చిగోళ్ళ బాలకృష్ణ, ఈమని మురళీకృష్ణ, పటాపంచల నరసింహారావు, జనసేన నాయకులు వై ఎస్ ఆర్, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైందవ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉంది

**● విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర అధ్యక్షులు సానా శ్రీనివాస్**



**హనుమాన్ జంక్షన్/విజయవాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** హైందవ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర అధ్యక్షులు సానా శ్రీనివాస్ అన్నారు. లోక కళ్యాణార్థం ఆది మహాలక్ష్మి ఆశీర్వాద యాత్ర చేపట్టిన అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ కార్యదర్శి ,యాత్ర దక్షిణ భారత సమన్వయకర్త చాంద్ మాల్ అగర్వాల్ బృందం చేపట్టిన దక్షిణ భారత యాత్రలో భాగంగా విజయవాడ నగరానికి విచ్చేసిన సందర్భంగా బుదవారం వారిని విజయవాడ విశ్వహిందూ పరిషత్ కార్యాలయానికి ఆహ్వానించి గౌరవించారు. ఈ సందర్భంగా సానా శ్రీనివాస్ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ లాక్ష్యంగా హిందువులను జాగృతం చేసేందుకు యాత్రలు ఎంతగానో దోహదపడ తాయన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే రీతిలో మరెక్కడా లేనివిధంగా హర్యానాలో ఆది మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నిర్మాణం పట్ల అందుకు కృషి చేస్తున్న ఈ బృందాన్ని విశ్వహిందూ పరిషత్ అభినందించింది. ఈ సందర్భంగా దక్షిణ భారత యాత్ర చేపట్టిన చాంద్ మాల్ అగర్వాల్ బృందాన్ని విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర కార్యవర్గం ఘనంగా సత్కరించింది. ఈ సమావేశంలో అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ కార్యదర్శి ,యాత్ర దక్షిణ భారత సమన్వయకర్త చాంద్ మాల్ అగర్వాల్ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ఆది మహాలక్ష్మి ఆశీర్వాద యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ప్రజలందరికీ ఆది మహాలక్ష్మి ఆశీర్వచనాలు లభించాలని ఆయన పేర్కొన్నారు. తమ యాత్రకు మద్దతుపలికి గౌరవించిన విశ్వహిందూ పరిషత్ ప్రముఖులను అభినందించారు. సత్కారం అందుకున్న వారిలో చాంద్ మాల్ అగర్వాల్, పీఎం గోయిల్, ఓం ప్రకాష్ అగర్వాల్, పురుషోత్తం కేజ్రీవాల్, అనిల్ కుమార్ గోయిల్, శ్యాంసుందర్ లిడ్మానీయ, యాత్ర మీడియా బృందం బడే ప్రభాకర్, జి ఎస్ ఎస్ రాజు, ఆవాల దుర్గాప్రసాద్, టీవీ రంగారావు, బద్దం సుమలత, వర్మ తదితరులు ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు పి రాఘవరాజు,కే. రామకృష్ణ, బి. వెంకట బాలకోటేశ్వరరావు, పేర్ల రవీంద్ర గుప్తా, కొంపల్లి శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.

# బాపులపాడు మండలం వీరవల్లి రైల్వేస్టేషన్ వద్ద ట్రాక్ పై 800 మీటర్లు మేరకు ఆర్వోబీ బ్రిడ్జి నిర్మాణం..





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి రైల్వేస్టేషన్ వద్ద ట్రాక్ పై నిర్మించే ఆర్వోబీ బ్రిడ్జి నిర్మాణం సంబంధించి గుడివాడ ఆర్డీవో బాల సుబ్రహ్మణ్యం, నేతృత్వంలో రెవిన్యూ, రైల్వే, అర్ అండ్ బి అధికారులు , గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి పరిశీలించారు. రోడ్డు నెంబర్ 166 నుంచి రైల్వే స్టేషన్ దాటి వై జంక్షన్ వరకు ( మల్లవల్లి , కొమ్మూరు వైపు వెళ్లే రహదారులు ) పరిశీలించారు. గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు సూచించిన రెండు రూట్లో ఒక రూట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.. సర్పంచ్ పిల్లా అనిత రామారావు, ఉప సర్పంచ్ లంక అజయ్, ఎంపిటీసి అమృతపల్లి సూర్యనారాయణ, తెలుగు యువత నాయకులు మండాది రవీంద్ర లు బ్రిడ్జి నిర్మాణం పై అధికారులతో చర్చించారు. గ్రామస్తులు ఏటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు పడుకుండా సౌకర్యవంతంగా బ్రిడ్జి వినియోగించుకునే విధంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సూచించారు. అలాగే విజయవాడ నిర్మించిన చనుమోలు వెంకట్రావు వై జంక్షన్ బ్రిడ్జి మాదిరిగా నిర్మించే విధంగా ప్రతిపాదనలు తయారుచేయాలని అధికారులను కోరారు.. సాధ్యమైనంత వరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆర్వోబీ ని నిర్మించాలని కోరారు.. అనంతరం గుడివాడ ఆర్డీవో బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైల్వే శాఖకు ప్రతిపాదనలు పంపిస్తానని అక్కడ అమోదం అయన తర్వాత సమగ్ర సర్వే ,టెండర్లు బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో బాల సుబ్రహ్మణ్యం, బాపులపాడు తహిసిల్ధార్ బి. మురళీకృష్ణ, ఆర్ అండ్ బి ఏఈ అరవింద్, డీఈ బలరాం రైల్వే శాఖ జేఈ డి.సుందర్ , వీఆర్వోలు అట్లూరి సునీల్ కుమార్, నాగరాజు ,శాట్రా కన్సల్టెన్సీ ఇంజినీర్ , బాపులపాడు సర్వేయర్ ఫణి కుమార్, వీలేజ్ సర్వేయర్లు ప్రేమ్, భాగ్యరావు, వీఆర్ ఏ లు కోటేశ్వరరావు,గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ పెన్షనర్ల ధర్నా !



**గుడివాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** బుధవారం ఏఐబిఎస్ఎన్ఎల్ పిడబ్ల్యూఎ గుడివాడ బ్రాంచ్ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ పెన్షన్ అసోసియేషన్ మరియు బ్యాంకర్స్ ఎల్ఐసి పోస్టల్ ఆధ్వర్యంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ దగ్గర సంయుక్తంగా ధర్నా నిర్వాహించారు. కేంద్ర ప్రభుత్వ కొత్త పెన్షన్ పాత పెన్షన్ రెండు విధానం తీసుకొచ్చింది.. దీనిని ఖండిస్తూ ఆల్ ఇండియా ఏఎస్ఐ ప్రధాన కార్యదర్శి కేంద్ర ప్రభుత్వం ఆల్ ఇండియా ఏఎస్ఐ ప్రధాన కార్యదర్శి ఖండించడం జరిగింది. అందువలన గుడివాడలో అందరూ పెన్షనర్లు ఈ ఫంక్షన్ ఖండిస్తూ తీర్మానించారు. ఈ సందర్భంగా బ్యాంకర్స్ పోస్టల్ నాయకులు, ఎల్ఐసి నాయకులు కేంద్ర ప్రభుత్వము ఎనిమిదవ సంఘం ఫంక్షన్ విధానం అందరికి అమలు చేయాలి అని సంఘం తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ నాయకులు చింతలూరు సత్యనారాయణ, మరదాని వెంకటేశ్వరరావు, సముద్రాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్స్ తరపున ఎల్ఐసి తరపున హెూలీ కుమార్ తదితరులు పాల్గొని నినాదాలు చేశారు.

# వేసవిలో మజ్జిగ ఏర్పాటు చేయడం అభినందనీయం

**● అర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు**



**గుడివాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** చనిపోయిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రజలకు బాటసారులకు ఉపయోగపడే మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ అన్నారు. గురువారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని భీమేశ్వరస్వామి దేవస్థానం ఎదురుగా శ్రీగాయత్రి కేటరింగ్ వద్ద చక్క వెంకటేశ్వరరావు, స్వరాజ్యంల జ్ఞాపకార్థం వారి కుమారుడు చక్కా పాపరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంను రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సేవ కార్యక్రమాలు నిర్వహించడంలో అర్యవైశ్యలు ముందుంటారన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాదచరులకు చల్లని మజ్జిగను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవరపల్లి కోటి, వైశ్య ప్రముఖులు కొత్త వీరయ్య, తిరివీధుల వెంకట సుబ్బారావు, బెజవాడ బాజేశ్వరరావు, కూరెళ్ల శ్యాంకుమార్, వీరవెంకటసత్యానారయణ, పోకూరి ప్రసాద్, జి.కాంతరావు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిదింటకుర్రులో తాటికుల ఇల్లు దగ్ధం..



**పామర్రు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** పెదపారపూడి మండలం జమ్మిదింటకూరు గ్రామమునందు గుడివాక వెంకట సుబ్బమ్మ తాటి ఆకుల ఇల్లు అగ్నిప్రమాదం గురైంది. నివాస గృహంలో గల గృహపకరణ సామాగ్రి మరియు బ్యాంక్ పుస్తకము, ప్రభుత్వ కార్డులు మొత్తం అంతయు కాలిపోయినవి. ఈ క్రమంలో గుడివాడ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా, ఫైరింజన్ల సాయంతో వారు మంటలను అదుపు చేసారు.

**గుడివాడ టౌన్ నందు.. :** గుడివాడ పట్టణము ఏలూరు రోడ్ లో సునీత టవర్స్ మూడో ఫ్లోర్ నందు వై.వెంకట కిరణ్ కుమార్, ప్లాట్ నందు గ్యాస్ వల్ల అగ్నిప్రమాదం సంభవించింది. గుడివాడ అగ్నిమాపక సిబ్బంది వెంటనే వెళ్లి అగ్ని ప్రమాదం చుట్టుప్రక్కలకు వ్యాపించకుండా వెంటనే నియంత్రణ చేయడం జరిగింది. ఈ ప్రమాదంలో కేవలం గ్యాస్ రెగ్యులేటర్, ట్యూబ్ మాత్రమే కాలి నష్టం జరిగిందని సిబ్బంది తెలియజేశారు.

# నేల భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన

**- కమలాపురం రైతులకు శాస్త్రవేత్త సూచనలు**



**పెడన,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** ఆచార్య ఎన్.జి. రంగా కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో డా. ఎమ్. వెంకటలక్ష్మి (సర్వేపోషణ విభాగం) నేతృత్వంలో కెమలాపురం పంచాయితీ ఉప్పల లవగుంట గ్రామంలో మట్టి నమూనా సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షల ప్రాముఖ్యతపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. మట్టి నమూనాలను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పరీక్షించుకోవడం వల్ల నేలలోని సూక్ష్మ, ప్రధాన పోషకాలు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకోవచ్చని తెలిపారు. అలాగే, ఉదజని సూచిక, ఎమా సూచిక, సేంద్రియ కార్బన్ స్థాయిలను గుర్తించి, అవసరమైన ఎరువులను సమతుల్యంగా వినియోగించుకునే అవకాశముందని వివరించారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకాన్ని సమతుల్యం చేసుకోవడం వల్ల నేల కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, ఖర్చులను తగ్గించుకోవచ్చని ఆమె తెలిపారు. భూసార పరీక్షలు కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ప్రయోగశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్రీమతి రాము పద్మావతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులకు ప్రకృతి వ్యవసాయమే మార్గం-టి.విజయ కుమార్

● ఎన్టీఆర్ జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన కేరళ వ్యవసాయ శాఖ మంత్రి








**జి.కొండూరు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న వాతావరణ మార్పులు వ్యవసాయ రంగంపై పెద్ద ప్రభావం పడుతోందని,దీంతో మట్టిలో జీవనశక్తి తగ్గిపోవడం, నీటి కొరత, పెరుగుతున్న ఉష్ణోగ్రత లు,అధికంగా కార్బన్ ఉద్గారాలు వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వీటిని తట్టుకొని నిలబడాలంటే ప్రకృతి వ్యవసాయమే సరైన పరిష్కార మార్గమని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ కుమార్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఎ.పి.సి. ఎన్. ఎఫ్) అద్వర్యంలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను అర్థం చేసుకోవటానికి కేరళ వ్యవసాయ శాఖ మంత్రి పి.ప్రసాద్ మరియు ఉన్నతాధికారుల బృందం ఏప్రిల్ 3 వ తేదీ గురువారం ఎన్.టి.ఆర్ జిల్లాలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు.ముందుగా విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్ లో కేరళ బృందం తో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ కుమార్ సమావేశమై గత తొమ్మిది సంవత్సరాలుగా ఏ.పి. సి.ఎన్.ఎఫ్ కార్యక్రమం ద్వారా ప్రకృతి వ్యవసాయంలో చేపట్టిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే 365 రోజులు భూమిని పంటలతో కప్పి ఉంచడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. రసాయన వ్యవసాయ పొలాలు మరియు ప్రకృతి వ్యవసాయ పొలాల మధ్య వ్యత్యాసాలను విశ్లేషిస్తూ పర్యావరణ విపత్తులకు ప్రకృతి వ్యవసాయ పంటలు ఎలా తట్టుకొని నిలబడతాయో వివరించారు. ప్రకృతి వ్యవసాయ పంటల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందనే విషయాన్ని ఆయన క్షుణ్ణంగా విశ్లేషించారు.ఈ సంధర్బంగా బృందం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

**జి.కొండూరు మండలంలో కేరళ బృందం క్షేత్ర పర్యటన:** కేరళ బృందం క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామ శివారు ప్రైవేటు గోశాల ఆవరణలో ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాల చక్రాన్ని ప్రదర్శిస్తూ ప్రకృతి వ్యవసాయం వెనుక ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ కుమార్ వివరించారు.అలాగే జీవ ఉత్ప్రేరకాలు, కషాయాల తయారీ విధానాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు.అనంతరం కేరళ బృందం అదే గ్రామానికి చెందిన మహిళా రైతు రమాదేవి మామిడి తోటను సందర్శించి ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలు, దిగుబడి, ఆదాయ వ్యయాలు, క్షేత్ర నిర్వహణ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.రసాయనిక వ్యవసాయం తో పోలిస్తే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత ఎక్కువగా ఉండడం బృందాన్ని ఆశ్చర్యపరిచింది. రైతు తన మామిడితోటలో, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పిఎండీఎస్) అనుభవాన్ని వివరించారు.సుమారు 30 రకాల విత్తనాలతో పి. యం.డి. ఎస్ విధానం అనుసరించిన కారణం గా తక్కువ నీరు అవసరం అవుతోందని తెలిపారు. రైతు బృందం రైతుతో మరియు ఏపీసీఎన్ఎఫ్ సిబ్బందితో ప్రకృతి వ్యవసాయంపై చర్చించారు.తదుపరి ఎస్.కె వలిబీ వెజిటేబుల్ "ఎ" గ్రేడ్ మోడల్ పరిశీలించి ఆ మోడల్లో అంతర పంటల సాగు, జీవ వైవిధ్యం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై చర్చించారు.అనంతరం రైతు గ్రూపుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేరళ బృందం వెంట వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, కేరళ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. శ్రీరామ్ వెంకట రామన్, అదనపు వ్యవసాయ డైరెక్టర్ థామస్ శామ్యూల్, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి, మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు, కేరళ బృందం లైజన్ అధికారి బి. వెంకటేశ్వరరావు, జి.కొండూరు మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్, మైలవరం మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి, ఎంపీ ఈవో లు,వి ఏ ఏ లు, వి హెచ్ ఏ లు, రైతులు, రైతు గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్లగొంది తిప్పలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ లో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల.. ఎమ్మెల్యే కాగిత...



**కృత్తివెన్ను,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న మాటను నిలబెట్టిన యుగపురుషుడు. వెండితెరపై నట విశ్వరూపం, రాజకీయాల్లో ప్రజల కోసం పోరాడిన అగ్రనాయకుడు నందమూరి తారక రామారావు అని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. కృత్తివెన్ను మండలం ఉర్లగొంది తిప్ప గ్రామంలో గురువారం దివంగత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఒక చరిత్ర, ఒక స్ఫూర్తి, ఒక శాశ్వత అనుభూతి. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు .. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు. పేద ప్రజలందరికీ రెండు రూపాయల కిలో బియ్యం అందచేసిన దేవుడని, ఆడపిల్లలకు ఆస్తి హక్కు కల్పించిన సంఘసంస్కర్త అని ఎమ్మెల్యే విశదీకరించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్య బోధనకు అవసరమైన ఎలక్ట్రానిక్ ఫర్నీచర్ ను అందించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఓడుగు తులసిరావు కూ నసాని చిన్న, నెక్కంటి భాస్కరరావు కూనసాని శ్రీనివాస్ అంగర రంగనాథ్, బొర్రా కాశి,నడకుడిది ఆంజనేయులు, బంగారు రాజు జల్లా రమేష్ జల్లా వెంకటేష్ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు..

## గంగానమ్మ అమ్మవారి అన్న సమారాధనకు 10,000 అందించిన విక్కుర్తి..



**కోడూరు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ అమ్మవారి 50వ జాతర మహోత్సవము నకు ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు గంగానమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను శ్రీనివాసరావుకి అందజేశారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో జరుగుతున్న అన్న సమారాధన కార్యక్రమానికి 10 వేల రూపాయల విరాళాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కోట యుగంధర్ రావు విక్కుర్తి శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు బడే గాంధీ, మాజీ ఎంపీపీలు పెద్ది భాస్కరరావు మాచర్ల భీమయ్య, మాజీ ఎంపీటీసీ బడే వీరబాబు తో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ఆక్వా రంగంలో అనుబంధ పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు

● గన్నవరం నియోజకవర్గంలో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు లేకుండా ప్రోత్సహిస్తాం ● యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ సంకల్పం ● ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు






**గన్నవరం,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం గన్నవరం మండలం తెంపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం బయోమెడ్ ఆక్వా కేర్ సంస్థ నూతనంగా నిర్మించిన మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ (యానిమల్ హెల్త్ కేర్ డివిజన్) యూనిట్ ను ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. బయోమెడ్ ఆక్వా కేర్ నూతన మాన్యుఫాక్చరింగ్ యూనిట్ సంస్థ ప్రారంభోత్సవ వేడుకలో ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ మరియు ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘు రామ కృష్ణంరాజు, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు డి. సుబ్బరాజు, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వి. నరేంద్ర వర్మ గారు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నూతన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నందుకు సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ సంస్థలో తయారయ్యే ప్రోడక్ట్ ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థ ద్వారా ఆక్వా రంగం లో ఆర్గానిక్ పద్ధతిలో ఫార్మింగ్ చేసేందుకు వీలుగా పాండ్ వాటర్ క్వాలిటీ ట్రీట్మెంట్, గ్రోత్ ప్రమోషన్స్, ప్రో బయోటెక్స్, మినరల్స్ తదితర ప్రొడక్ట్స్ ను మ్యానుఫ్యాక్చరింగ్ చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలో పారిశ్రామికవేత్తలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని హామీ ఇస్తూ వారు నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తే చాలని ఎమ్మెల్యే యార్లగడ్డ కోరారు. గత వైసిపి ప్రభుత్వ హయం లో అవలంభించిన పారిశ్రామిక విధ్వంసకర నిర్ణయాలను తాము ఎన్నటికీ అమలు చెయ్యమని, వీలైనన్ని పరిశ్రములు ఏర్పాటుచేసి ఎక్కువ మంది యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో పారిశ్రామిక వేత్తలతో పాటు ప్రజా ప్రతినిధులైనా రఘు రామకృష్ణం రాజు ని మరియు స్వయంగా తానని కూడా అప్పట్లో వైసీపీ గెలుపు కోసం శ్రమించినప్పటికీ తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆక్వారంగ రైతులు, డీలర్లు, మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు టిడిపి గుర్తింపు కార్డుల పంపిణీ



**ఆగిరిపల్లి,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం పిన్నమరెడ్డిపల్లి గ్రామంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జన్ని రాంబాబు, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కుంపటి కోటేశ్వరరావు, మండల తెలుగు యువత నాయకులు యలమర్తి భవానీ శంకర్. ,తెలుగు దేశం పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు గోళ్ళ బాలయ్య, తెలుగు దేశం పార్టీ గ్రామ ఉప సర్పంచి రొంపిచర్ల వెంకటరత్నం ,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు రొంపిచర్ల గిరిధర్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వేసవికాలంలో చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయి



**పెదకూరపాడు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రత దృష్ట్యా చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఇంటి నుండి బయటకు వచ్చే సమయంలో ప్రతివారు జాగ్రత్తలు పాటించాలని పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాగునీటి చలివేంద్రం వద్ద గుడిపూడి కాంతారావు రెండవ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఉచిత నిమ్మరసాన్ని ఎమ్మెల్యే ప్రవీణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ .ఎవరి పరిధిలో వారు తమకున్నంతలో ఇతరులకు సహాయం చేస్తే ఎంతో తృప్తిగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్తిమల్ల రమేష్,గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు,మండల టిడిపి నాయకులు మక్కెన సాగర్, అర్తిమల్ల శ్రీనివాసరావు, వాసిరెడ్డి అనిల్ కుమార్, నరేష్, జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా దాసరి విజయ్ బెన్నిబాబు, కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు,కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, కొర్రపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెయ్యి మందికి నిమ్మ రసాన్ని నిర్వాహకులు పంపిణీ చేశారు.

# కృష్ణమ్మ విగ్రహానికి మరమ్మత్తులు

● విగ్రహం బాగు చేయించి పునరుద్ధరణ ● చొరవ చూపిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయిబాబు



**కోడూరు, ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోనే సుప్రసిద్ధ పర్యాటక క్షేత్రంగా భాసిల్లుతున్న కోడూరు మండలం పాలకాయతిప్ప సమీపంలోని సాగర సంగమ క్షేత్రం వద్ద ఉన్న కృష్ణమ్మ విగ్రహానికి లయన్స్ క్లబ్ ఆఫ్ దివిసీమ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు మరమ్మత్తులు చేయించారు. ఇటీవల ఈ విగ్రహం పడిపోయి కూరుకుపోయి కనిపించకుండా పోయింది. కొందరు కోడూరు పాత్రికేయులు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గారి కృషితో అధికారులు, విగ్రహం వెలికితీశారు. అయితే విగ్రహంలో పూర్ణకుంభం పట్టుకున్న చెయ్యి, కాలి వెళ్ళు విరిగిపోయి ఉన్నాయి. దీంతో కృష్ణమ్మ విగ్రహం తిరిగి నిలబెట్టే పరిస్థితి లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో చేయి- చేయి కలుపుదాం కృష్ణవేణమ్మను నిలుపుదాం.. అను కథనానికి స్పందించి లయన్స్ క్లబ్ ఆఫ్ కోడూరు - దివిసీమ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణవేణమ్మ విగ్రహాన్ని పునః ప్రతిష్టించి మెరుగులు దిద్ది.. పూర్వ వైభవాన్ని సంతరించేలా రూ.40వేలు వెచ్చించి తన వంతు కృషి చేశారు. కృష్ణమ్మ విగ్రహానికి పాత రూపు తీసుకువచ్చేందుకు కోడూరులో శివాలయం పనులు చేసేందుకు కోటప్పకొండ నుంచి వచ్చిన నిపుణులు అయిన 5 శిల్పులతో పునరుద్దరణ చేయించారు. విరిగిన పూర్ణకుంభ సహిత చేతిని, కాలి వేళ్ళను పునరుద్దరణ చేయించారు. ఇంకా పలు చోట్ల డ్యామేజులు బాగు చేయించారు. తద్వారా కృష్ణవేణమ్మను యథాస్థానంలో నిలిపారు.

## నూతన వంతెనలు నిర్మాణాలకు శ్రీకారం



**అమలాపురం,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం పట్టణంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ రద్దీ పెరిగిన కారణంగా నూతన వంతెనల నిర్మా ణానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా కలెక్టరు మహేష్ కుమార్ తెలిపారు.ఈదరపల్లి వంతెన వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద రావు జిల్లా కలెక్టరు పరిశీలించారు. వంతెన స్థితిగతులు రాకపోకల అంశాలపై ఎమ్మెల్యే జిల్లా కలెక్టరు వారికి వివరించారు వంతెనకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను వారు నిశితంగా పరిశీలించి వంతెన నిర్మాణానికి ఏ విధమైన అడ్డంకులను లేకుండా పూర్తిగా ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. వంతెన వద్ద రోడ్ల ఇరువైపులా ఉన్న ఆక్రమణల వివరాలను ఆర్డిఓ తహశీల్దారు సర్వేయర్లు జిల్లా కలెక్టరు వారికి రికార్డుల ఆధారంగా వివరించారు ఆక్రమణలను పూర్తిగా తొలగించి వచ్చే నెలలో నూతన వంతెన నిర్మా ణాన్ని రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించ నున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. పూర్తిగా ఆక్రమ ణలను తొలగించి నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలని రెవెన్యూ స్థానిక పురపాలక, రహదారులు భవనాల శాఖ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. అనంతరం వారు నడిపూడి లాకు వద్ద ట్రాఫిక్ మళ్లింపు కొరకు స్థానిక ఎమ్మెల్యే ఆనందరావు వారు ప్రతి పాదించిన నూతన ప్రతిపాదిత వంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ బి.కృష్ణారావు, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కే.మాధవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. బాబ్జి రాజు, మున్సిపల్ కమిషనర్ కే వి వి ఆర్ రాజు స్థానిక తహశీల్దారు అశోక్ కుమార్, రహదా రులు భవనాల శాఖ డివిజనల్ ఇంజనీర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ 3వ జోన్ కు నీటి విడుదలను 2000 క్యుసెక్కులకు పెంచాలి

● తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటి




**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు తెలంగాణ ప్రభుత్వం సాగర్ జలాలను పూర్తి స్థాయిలో విడుదల చేసిన నేపథ్యంలో ఈరోజు ఉదయం రెడ్డిగూడెం మండలం, మద్దులపర్వ లోని 5.961 కి.మీ. రెగ్యులేటర్ దగ్గర విడుదలవుతున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు తదితరులు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ లతో, స్థానిక ఎన్.ఎస్.పి. అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ సమయంలో ఈ రెగ్యులేటర్ నుండి నూజివీడు బ్రాంచి కాలువకు 500 క్యుసెక్కులు, మైలవరం బ్రాంచి కాలువకు 650 క్యుసెక్కులు నీటిని విడుదల చేయటం గమనించారు. ఈ సందర్భంగా ఈరోజు సాయంత్రం బాపులపాడు మండలం రంగన్నగూడెం లోని సాగు నీటి సంఘాల సమాఖ్య క్యాంప్ కార్యాలయం నుండి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బోర్డర్ కు ఈరోజు 1635 క్యుసెక్కులు విడుదల చేసిందని, అక్కడినుండి 117 కి.మీ. దగ్గర 1190 క్యుసెక్కులు డిశ్చార్జి రాగా దిగువకు విడుదల చేస్తున్నామని, ఇంకా మైలవరం బ్రాంచి కాలువ పరిధిలో చివరి ప్రాంతమైన మూలపాడు, ఇబ్రహీంపట్నం, చెవుటూరు మేజర్లకు ఇంకా సాగునీరు అందక తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని పైన వున్న తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో సాగర్ నీటి విడుదల పరిమితిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ పైనుంచి వస్తున్న సాగర్ జలాలను కింద తీవ్ర నీటి ఎద్దడి దృష్ట్యా మైలవరం బ్రాంచ్ కాలువకు 650 క్యుసెక్కులు, నూజివీడు బ్రాంచ్ కాలువకు 500 క్యుసెక్కులు సమన్వయం చేసుకుని ఇస్తున్నామని ఇంకా నూజివీడు బ్రాంచి కాలువ పరిధిలో చివరి ఆయకట్టులో వున్న మాచవరం, నూజివీడు, బాపులపాడు, జక్కంపూడి మేజర్లకు, కేసరపల్లి మైనరు కు కనీసం ఒక్క చుక్క కూడా సాగునీరు ఇంతవరకు అందలేదని, దీనివల్ల ఆయకట్టులో తీవ్ర నీటి ఎద్దడి నెలకొని రైతులు సాగునీరు, తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, 3వ జోన్ కు 14 టి.ఎం.సి. ల అధికారిక వాటా ఉన్నప్పటికి నేటి వరకు అరకొరగా 5 టి.ఎం.సి.లు మాత్రమే తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిందని ఈ రోజు 3వ జోన్ కు ఇస్తున్న 1635 క్యుసెక్కుల నీటి డిశ్చార్జిని 2000 క్యుసెక్కులకు పెంచి ఏప్రిల్ 15 వరకు సాగునీటిని విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



"ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్" గా బుధవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈరోజు ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి "శ్రీ కనకదుర్గ అమ్మవారిని" దర్శించుకున్న చైర్మన్ జి నరసింహ యాదవ్ -విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188